

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

[illegible] 24 అసెంబ్లీ, 3 పార్లమెంటు స్థానాల్లో జనసేన పోటీ చేస్తుంది. [illegible] టీడీపీ పోటీ చేస్తుంది. [illegible]

-నారా చంద్రబాబునాయుడు



## లోకేష్‌కు జెడ్ కేటగిరీ భద్రత

7



# రాష్ట్ర ప్రగతి రథానికి
# నేను డ్రైవర్నవుతా!

- రాతియుగం నుంచి స్వర్ణయుగంవైపు పరిగెత్తిస్తా
- తిరుపతి కేంద్రంగా టెంపుల్ టూరిజం ప్రణాళిక
- ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తిరుపతి -నెల్లూరు -చెన్నై
- మన బ్రాండ్ విజన్.. జగన్ బ్రాండ్ పాయిజన్
- అన్ని రంగాలపై జగన్ అక్రమాల మార్క్
- రాజధానిపై జగన్‌వి పన్నాగ కూతలు..
- వైసీపీ అధినేతపై ధ్వజమెత్తిన చంద్రబాబు

2

ఆంధ్ర రాష్ట్రాన్ని రాతియుగం నుంచి స్వర్ణయుగానికి పరిగెత్తించే ప్రగతి రథానికి నేను డ్రైవర్నవుతాను. జగన్ ఏలుబడిలో రాతియుగాన్ని తలపిస్తున్న నవ్యాంధ్రను స్వర్ణాంధ్రవైపు పరుగులు తీయిస్తాను. అనుభవశూన్య, రాష్ట్ర విధ్వంసకుడైన జగన్ ఏలుబడిలో గాడితప్పిన పాలనను, అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు నా అనుభవాన్ని, తెలివితేటలను రంగరిస్తాను. రాష్ట్ర ప్రగతిని విధ్వంసం చేసిన జగన్ అసమర్థ పాలనను ఇక ఉపేక్షించలేం. విధ్వంస పాలకుడిని తరిమికొట్టకపోతే రాష్ట్రం ఉనికికే ప్రమాదం. కూటమి సభలకు జనం నీరాజనాలు పలకడాన్ని చూస్తుంటే జగన్ పనైపోయిందని అర్థమవుతుంది. జగన్ పాలనలో ఏ ఒక్క రంగమూ సక్రమంగా లేదు. అలాంటి చెత్త పాలనను ఇక మనం భరించాల్సిన అవసరం లేదు. కూటమి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వాన్ని మీరు గెలిపించండి. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే బాధ్యత మేం తీసుకుంటాం.

-శ్రీకాళహస్తి సభలో చంద్రబాబు

## వాలంటీర్లకు ఈసీ చెక్

వారితో పింఛన్ల పంపిణీ వద్దని ఆదేశం

7



## ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా యుద్ధప్రాతిపదికన పింఛన్లు పంపిణీ చేయాలి

-అచ్చెన్నాయుడు

7

## నెల్లూరు ఎస్పీని విధులనుంచి తొలగించాలి

సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు

8

## పేదల పెన్నిధి చంద్రబాబు, పేదల ద్రోహి జగన్: బుద్దా వెంకన్న

9



## ఓటమి భయంతో పదేపదే అవే అబద్ధాలు

జగన్‌పై మండిపడ్డ దేవినేని

9

## దళితులపై జగన్ కపట ప్రేమ

సూళ్లూరుపేట ప్రజాగళంలో చంద్రబాబు

5

## సైకో బెండుతీద్దాం

క్విట్ జగన్ -సేవ్ ఏపీ.. నినదించిన చంద్రబాబు

3,4

## రాష్ట్ర ప్రగతి రథానికి

# నేను డ్రైవర్నవుతా!



- రాతియుగం నుంచి స్వర్ణయుగంవైపు పరిగెత్తిస్తా
- తిరుపతి కేంద్రంగా టెంపుల్ టూరిజం ప్రణాళిక
- ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తిరుపతి -నెల్లూరు -చెన్నై
- మన బ్రాండ్ విజన్.. జగన్ బ్రాండ్ పాయిజన్
- అన్ని రంగాలపై జగన్ అక్రమాల మార్క్
- రాజధానిపై జగన్‌వి సన్యాసి కూతలు..
- వైసీపీ అధినేతపై ధ్వజమెత్తిన చంద్రబాబు



[illegible]

### ఏపీని అగ్రస్థానంలో నిలిపేవాడిని....

[illegible]





విధ్వంస పాలకుడు సైకో బెండుతీద్దాం. 'క్విట్ జగన్, సేవ్ ఏపీ' -అదే చైతన్యరథంనుంచి ప్రొద్దుటూరు నుంచి రాష్ట్రానికి నేనిస్తున్న పిలుపు. ఐదేళ్లలో కడప స్టీల్ ప్లాంట్ కట్టలేని దద్దమ్మ జగన్. సీమ అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదు. చిన్నాన్నను చంపిన నిందితుడిని ఎంపీగా నిలబెట్టి ఓట్లడుగుతారా? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. కులం, మతం, ప్రాంతాల వివాదం పెట్టి కుట్ర చేస్తున్నారు. ఆ మాయలో ప్రజలు పడొద్దు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించడమే మనందరి లక్ష్యం.

-చంద్రబాబు నాయుడు

# సైకో బెండుతీద్దాం

## క్విట్ జగన్ -సేవ్ ఏపీ.. నినదించిన చంద్రబాబు

- కడపకు స్టీల్ ప్లాంట్ కట్టలేని దద్దమ్మ జగన్ • సీమ అభివృద్ధిపై మాట్లాడే అర్హతుందా?
- బాబాయి హత్య నిందితుడికి కడప సీటా? • కడపలో కూటమిదే గెలుపు
- కుల మతాలకు అతీతంగా ఆలోచించాలి • రాష్ట్రాన్ని స్వర్ణయుగంవైపు నడిపిస్తా

## ప్రొద్దుటూరు ప్రజాగళానికి పోటెత్తిన జనం

ప్రొద్దుటూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుడు అంచనా వేస్తున్నాడు జగన్. [illegible]

[illegible]

**జగన్‌కు పులివెందులే పొమ్మంటోంది**

[illegible]

**నీటి విలువ తెలియని వ్యక్తి జగన్**

[illegible]

**బాబాయి హత్య నిందితుడికి కడప సీటా?**

[illegible]

(మిగతా 4లో)

### బాబు చెప్పిన యథార్థ ఘటన

[illegible]



ప్రొద్దుటూరులో జనంమధ్య నడుస్తున్న చంద్రబాబు నాయుడు





# సైకో బెండుతీద్దాం

రాష్ట్రంలో గంజాయి ప్రమాదకరంగా మారింది. వైసీపీ మాఫియా ఎక్కడపడితే అక్కడ గంజాయి కూడా అమ్ముతున్నారు. పిల్లలు కూడా గంజాయికి బానిసలవుతున్నారు. జీవితాలు నాశనమైపోతున్నాయి. ఈ ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా గంజాయిపై సమీక్ష చేయలేదు. నేను ముఖ్యమంత్రి అయిన వంద రోజుల్లో గంజాయిని అరికడతా. గంజాయి అమ్మేవాడు భూమ్మీద ఉండటానికి వీల్లేదు. దానికి తోడు 25 వేల కేజీల డ్రగ్స్ విశాఖ వచ్చాయి. చేతకాని దద్దమ్మలు నాపై విమర్శలు చేస్తున్నారు. నేను సీఎంగా ఉండి ఉంటే గంజాయి మాఫియా మక్కెలు విరగ్గొట్టేవాణ్ణి. అమ్మినవాణ్ణి, తెచ్చినవాణ్ణి బొక్కలో పడేసేవాణ్ణి. ఇక మద్యం విషయానికి వస్తే నాసిరకం బ్రాండ్లతో పేదల జీవితాలతో ఆడుకుంటున్నాడు. మహిళల మాంగల్యాలు తెంచుతున్నాడు. మీలో చైతన్యం రాకపోతే జలగలా మీ రక్తం తాగుతాడు. జగన్‌రెడ్డివల్ల తెలుగుజాతి నిర్వీర్యం అవుతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

**కడపకు ఒక్క పరిశ్రమైనా వచ్చిందా..?**

కృష్ణా జలాలు రాయలసీమకు తేవాలనేది ఎన్టీఆర్ కల. గోదావరి జలాలు రాయలసీమకు తేవాలని, పోలవరం పూర్తి చేయాలనేది నా కల. ఈ ఐదేళ్లు నేనుంటే గోదావరి నీటితో రాయలసీమ సస్యశ్యామలమయ్యేది. మిమ్మల్ని నమ్మించి గొంతు కోశాడు జగన్‌రెడ్డి. ఈ ఐదేళ్లలో కడప జిల్లాకు ఒక పరిశ్రమ వచ్చిందా? మన కులం, మన మతం అని మోసపోవద్దు. టీడీపీకి పట్టంగట్టండి. సీమగురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదు. నేనూ రాయలసీమ బిడ్డనే. సీమను రతనాలసీమగా చేసే బాధ్యత నాది. మీరుణం తీర్చుకుంటా. గతంలో టీడీపీ హయాంలో రైతులకు 90శాతం సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలిచ్చాం. 10 లక్షల ఎకరాలకు కనెక్షన్లు ఇచ్చాం. రూ.4 వేల కోట్లతో వ్యవసాయ పరికరాలు అందించాం. రాయలసీమ బాగుపడాలంటే క్విట్ జగన్ రెడ్డి -సేవ్ రాయలసీమ అనేది ప్రజల నినాదం కావాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

**నాది విజన్.. జగన్ పాయిజన్**

చంద్రబాబు ఒక బ్రాండ్. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా. జగన్‌రెడ్డి పుట్టకముందు నుంచే నేను రాజకీయాలు చేస్తున్నా. నీ కలలో మీ నాన్నతో మాట్లాడు. హైదరాబాద్ అభివృద్ధికి నేను ఫౌండేషన్స్ వేశాను. హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డుకు శ్రీకారం చుట్టాను. మెట్రో తెచ్చి 165 కిలోమీటర్లకు రూపకల్పన చేసిన రూపశిల్పిని నేను. హైదరాబాద్ ఎయిర్ పోర్టు కోసం 5వేల ఎకరాలు తీసుకుని నిర్మించాం. నాది విజన్ జగన్ రెడ్డిది పాయిజన్. ఆడబిడ్డల కోసం పనిచేసిన పార్టీ ఒక్క టీడీపీనే. మహాశక్తి కార్యక్రమం కింద నా ఇంటి ఆడపడుచులను ఆదుకుంటా. సంపద సృష్టించి పేదలకు పంచడం నాకు తెలుసు. ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్ ప్రయాణం వంటి పథకాలు విజయవంతంగా అమలు చేస్తాను. రైతును రాజుని చేస్తా. కోల్డ్ స్టోరేజీలు పెట్టి, సబ్సిడీలు ఇస్తానన్నారు.

**ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు**

జాబు రావాలంటే బాబు రావాలి. వచ్చే ఐదేళ్లలో 25 లక్షల ఉద్యోగాలు ఇస్తాను. మెగా డీఎస్సీ నిర్వహిస్తాను. ముఖ్యమంత్రిగా నేను 8సార్లు, ఎన్టీఆర్ 3 సార్లు డీఎస్సీ పెట్టాం. ఐదేళ్లలో జగన్ రెడ్డి డీఎస్సీ పెట్టాడా? అన్నా క్యాంటీన్లు తీసేసి పేదవాళ్ల పక్షం అని ఎలా అంటావ్ జగన్ రెడ్డీ? ఇంటినుంచే పనిచేసేలా వర్క్ ఫ్రమ్ హోమ్ తెస్తాను. ప్రొద్దుటూరులో ఒక ఐటీ పార్క్ తెస్తాను. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాను. ఏపీని ప్రపంచానికి అనుసంధానిస్తా. ఇంటింటికీ మంచినీళ్లిస్తా. బీసీలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తాను. పెన్షన్ రూ.4 వేలు చేస్తాం. 3వ తేదీకి రూ.4 వేలు ఇంటికే పంపిస్తా. 3 నెలలూ పెన్షన్ తీసుకోకపోతే రూ.12 వేలూ ఒకేసారి ఇస్తాం. మైనారిటీలు ఎవరూ జగన్ రెడ్డి మాటలు నమ్మొద్దు. అవినాష్ రెడ్డిని కాపాడుకునేందుకు ముస్లింల హక్కులను కాలరాశాడు. ఎన్డీఏ ఉన్నప్పటికీ 4శాతం రిజర్వేషన్లు కాపాడాను. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఉందా జగన్ రెడ్డికి? మాదిగలకు ఏబీసీడీ క్యాటగిరి ఇచ్చేందుకు ఎన్డీఏ ముందుకొచ్చింది. సమాజంలో జనాభా దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.



**జగన్‌రెడ్డి ఎడమ చేత్తో రూ.10 ఇచ్చి రూ.100 లాగుతున్నాడు. సాక్షిలో ప్రకటనలు ఇచ్చుకుంటాడు. కరెంటు బిల్లులు పెంచి పేదలను బాదుతున్నాడు. ఒక్క కరెంటు విషయంలోనే ఒక్కో కుటుంబంపై రూ.30 వేల భారం పడుతోంది. నేను ఏపీకి సోలార్ తెచ్చాను. దాన్ని నాశనం చేశాడు దుర్మార్గుడు. ప్రజలపై రూ.60 వేల కోట్ల భారం వేశాడు. ప్రొద్దుటూరులో ఇసుక దొరుకుతోందా? 40 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశాడు. భారతి సిమెంట్ రేట్లు పెంచుకున్నాడు. పేదలకు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి. మంచి చేసి ఉంటేనే ఓటేయమని జగన్‌రెడ్డి అంటున్నాడు. అతనివల్ల నష్టం జరిగిందని భావిస్తే టీడీపీకి ఓటేయండి. ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి. రాష్ట్రాన్ని రాతియుగం వైపు కాదు, స్వర్ణయుగం వైపు తీసుకెళ్లే పూచీ నాదీ.**



ప్రొద్దుటూరు సభలో మాట్లాడుతున్న తెలుగుదేశం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వరదరాజులు రెడ్డి, భూపేష్ రెడ్డి

## రాచమల్లు కాదు.. రాచముల్లు!

స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు... ప్రొద్దుటూరుకు రాచముల్లు. మొత్తం దోచేశాడు. బియ్యం, మద్యం, మాఫియా, డీజిల్ అన్నింటిలో వాటా ఉందా లేదా? సెటిల్ మెంట్లు చేస్తాడు. సంఘ విద్రోహక శక్తులను తరిమికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ రూ.131 కోట్లు బొక్కేశాడని, అన్నింటికీ ఫిక్సడ్ రేట్లు పెట్టడం అతని అలవాటన్నారు. రాచమల్లు ఆస్తి రూ.2 వేల కోట్ల పైమాటే. మరి జగన్‌రెడ్డి ఆస్తి లక్షల కోట్లేగా. పోస్టింగ్ ఏదైనా చదివించుకోవాల్సిందే. అక్రమ సంపాదనలో ఆరితేరిపోయాడు. ఎర్రచందనం వ్యాపారం చేస్తాడు. బీసీ నేత నందం సుబ్బయ్యను దారుణంగా చంపారు. నేను ఆ కుటుంబాన్ని ఆదుకున్నాను. రూ.20 లక్షలిచ్చానని గుర్తు చేశారు. బాబాయ్‌ని చంపావ్. సుబ్బయ్యను చంపావ్. ఒంటిమిట్టలో చేనేత కుటుంబాన్ని పొట్టన పెట్టుకున్నావ్. నీ దుర్మార్గాలకు ఇంకెందరు బలికావాలి జగన్‌రెడ్డీ? అని నిలదీశారు. దుర్మార్గుడినుంచి ప్రజల ఆస్తులకు రక్షణ ఉండాలంటే, ఈసారి వరదరాజులు రెడ్డిని గెలిపించండి. ప్రొద్దుటూరు దశ మారిపోతుంది. సైకోని తరిమికొట్టండి. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి పట్టం కట్టండి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.



చంద్రబాబు ప్రసంగానికి కేరింతలు కొడుతున్న జనం



మండుటెండను లెక్క చేయకుండా పోటెత్తిన జనం..

చైతన్యరథం



# దళితులపై కపట ప్రేమ

- జగన్‌ను నమ్మినందుకు నిండా ముంచేశాడు
- 188 మంది దళితులను ఊచకోత కోశాడు
- దళిత అభ్యున్నతికి ప్రత్యేక పథకాలే లేవు
- 27 సంక్షేమ పథకాలనూ రద్దు చేసిన ఘనుడు
- జగన్ తప్పులను రాష్ట్ర ప్రజలు క్షమించరు
- సంపద సృష్టించి సంక్షేమం కొనసాగిస్తా..
- సూళ్లూరుపేట ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన



నాయుడుపేట (చైతన్య రథం): దళితులపై కపట ప్రేమ చూపించే జగన్.. దళిత జాతికే ద్రోహం చేశాడని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు అమలు చేసే సాధారణ పథకాలే తప్ప, దళితుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వని జగన్‌ను దళితులు క్షమించరని హెచ్చరించారు. ప్రజాగళం ఎన్నికల సభలలో భాగంగా శనివారం సాయంత్రం సూళ్లూరుపేటలో నిర్వహించిన సభలో అశేష జనాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. సూళ్లూరుపేట సెగ్మెంట్ ఎస్సీలకు కంచుకోట అంటూ.. దళితులపట్ల ప్రేమ నటిస్తూనే జగన్‌రెడ్డి వాళ్ల గొంతు కోశాడని వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలో దళితులను ఉద్ధరించకపోగా.. తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలనూ రద్దుచేసి పెత్తందారు నైజాన్ని ప్రదర్శించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత విద్యార్థుల ఉన్నతికి ఏర్పాటు చేసిన బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు జగన్ రద్దు చేశాడన్నరు. ఎస్సీ విద్యార్థులు అంతర్జాతీయంగా ఉన్నత విద్య అభ్యసించడానికి అంబేద్కర్ విదేశీ విద్యా విధానం తీసుకొస్తే.. అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకున్న దుర్మార్గుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు అంబేద్కర్ కంటే గొప్పవాడివా జగన్‌రెడ్డీ అని నిలదీశారు. కపట ప్రేమ నటిస్తూనే దళితులపట్ల అనుచితంగా ప్రవర్తించిన జగన్.. దళితుల గొంతు నులిమేశాడని దుయ్యబట్టారు. ఐదేళ్ల పెత్తందారీ పాలనా కాలంలో వేలాది దళితులపై దాడులకు తెగబడిన జగన్ సర్కారు, 188మంది దళితులను పొట్టన పెట్టుకున్నాడన్నారు. కాకినాడలో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఘటన రాష్ట్రాన్ని భయభ్రాంతులకు గురిచేసిన వైనాన్ని గుర్తుచేస్తూ.. దళితులపట్ల జగన్ సర్కారు చూపించిన కాఠిన్యానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు. పార్టీ ఆవిర్భావం నుంచి దళితులకు టీడీపీ అండగా ఉంటుందని గుర్తు చేస్తూ.. దళితుల్లో పేదరిక నిర్మూలనకు తెలుగుదేశం కృషి చేసిందని చంద్రబాబు వివరించారు. వైసీపీ దళిత అభ్యర్థిత్వంపై తాను విమర్శలకు దిగినట్టు వచ్చిన వార్తలను ఖండిస్తూ.. దళితులపై కపట ప్రేమ చూపించొద్దని జగన్‌కు చేసిన హెచ్చరికను దారుణంగా వక్రీకరించారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్లను పెళ్లి చేసుకున్న ఎస్సీలకే సీట్లిస్తారా? ఇదేనా సామాజిక న్యాయమంటే? అని వైసీపీని నిలదీశారు. తెలుగుదేశం పార్టీకి దళితులను దూరం చేయడానికి వైసీపీ వక్రీకరణలకు దిగుతోందని, ఇలాంటి కుట్రలు తన రాజకీయ జీవితంలో చాలా చూశానని చంద్రబాబు హెచ్చరించారు.

సూళ్లూరుపేట సభకు విచ్చేసిన జనాన్ని చూస్తుంటే.. కూటమి విజయం తథ్యమని అర్థమవుతుందన్నారు. తప్పులుమీద తప్పులు చేస్తూ జగన్ వెయ్యి తప్పులు దాటేశాడని, అలాంటి విధ్వంస పాలకుడిని మీరు క్షమిస్తారా? అని ప్రజలను ప్రశ్నించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తుతోందని, ఈ చైతన్యం కూటమి విజయానికి నాందికావాలని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. వైసీపీని నమ్మి సూళ్లూరుపేట ప్రజలు 2019లో ఓటేస్తే.. జగన్ నిలువునా మోసం చేశాడన్నారు. దళితులకు కూటమి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని హామీ ఇస్తూ.. జగన్ ఏలుబడిలో రాష్ట్రంలోని ఏవర్గానికీ న్యాయం జరగలేదని చంద్రబాబు విమర్శించారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని, రైతులు, యువకులు, మహిళలు తదితర వర్గాలు ఫ్యాన్ రెక్కలు విరిచి డస్ట్‌బిన్‌లో వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

తిరుపతి పార్లమెంటులో కూటమి అభ్యర్థి వరప్రసాదరావు, సూళ్లూరుపేటలో నెలవల సుబ్రమణ్యం కుమార్తె విజయశ్రీకి సంపూర్ణ మద్దతిచ్చి గెలిపించాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూరించాలంటే ఎన్డీఏతో పొత్తు తప్పనిసరి అని ఈ సందర్భంగా వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత –చదువుకున్న యువకులు ఉద్యోగాల కోసం వేరే ప్రాంతాలకు పోవాల్సిన అవసరం ఉండదన్నారు. గతంలో టీడీపీ పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తే.. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం నుంచి పరిశ్రమలను తరిమేశాడన్నారు. శ్రీసిటీతో తిరుపతిని ఎలక్ట్రానిక్ హబ్‌గా అభివృద్ధి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజలు ప్రపంచాన్ని శాసించాలన్న ఉద్దేశంతో టీడీపీ హయాంలో టీసీఎల్, హీరో, జోరో, సెల్‌కాన్, డిక్సన్‌లాంటి కంపెనీలను తీసుకొచ్చి ఉద్యోకావకాశాలు కల్పించామని గుర్తు చేశారు. కానీ జగన్‌రెడ్డి జాకీ, అమర్‌రాజా లాంటి కంపెనీలను ఇక్కడ నుంచి తరిమేశాడన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీలను తీసుకురావడం బాబు బ్రాండైతే.. భూంభూంలాటి మందు బ్రాండ్లు తేవడం జగన్ బ్రాండని ఎద్దేవా చేశారు.

ఎర్రచందనం స్మగ్లర్లకు ఎమ్మెల్యే టికెట్లు, దోపిడీదారులకు ఎంపీ టికెట్లు ఇచ్చిన ఘనత వైసీపీకే దక్కుతుందని దుయ్యబట్టారు. ఇప్పటివరకూ అబద్ధాలు చెప్పి జగన్ అందరి చెవుల్లో పువ్వులు పెట్టాడు, తెలివైన మీరంతా జగన్ చెవిలో పువ్వుపెట్టి శాశ్వతంగా రాజకీయ విరామం ఇవ్వాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వాలంటీర్ వ్యవస్థపై వైసీపీ ప్రచారం చేస్తున్న కట్టుకథలను కొట్టిపారేస్తూ.. ఉన్నత చదువులు చదువుకున్న వాళ్లకు రూ.5వేల జీతంలో బతుకుల్ని బందలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్ వ్యవస్థలో తటస్థంగా ఉన్నవాళ్లకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇస్తున్నా.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్నత చదువుల అర్హత ఉన్నవాళ్లకు మెరుగైన జీతాలు సంపాదించుకునే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సెంటు ఇంటిస్థలం పేరుతో జగన్ సర్కారు దారుణ దోపిడీకి పాల్పడిందని, తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత సెంటు ఇళ్ళ కాలనీలను రద్దు చేయడం ఉండదన్నారు. ఆ స్థలాల్లో ఇళ్లు కట్టించడంతోపాటు.. గతంలో మాదిరి రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిచ్చే పథకాన్నీ కొనసాగిస్తామన్నారు. తిరుపతిలో టీడీఆర్ బాండ్లలో రూ.25 వేల కోట్లు స్కాంకు జగన్ అండ్ కో పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం, తణుకు, గుంటూరు, విజయవాడ, తిరుపతిలాంటి నగరాల్లో టీడీఆర్ బాండ్ల పేరుతో పెద్దఎత్తున స్కాంకు పాల్పడారని, తెలుగుదేశం ప్రభుత్వం రాగానే టీడీఆర్ బాండ్లు రద్దు చేసి, అవినీతి లెక్కలు తేలుస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిన జగన్.. ఆస్తులనూ తాకట్టుపెట్టి రాష్ట్రాన్ని కుదేలపర్చాడని చంద్రబాబు దుయ్యబట్టారు. మరోసారి అవకాశమిస్తే ప్రజల వ్యక్తిగత ఆస్తులనూ తాకట్టుపెట్టగల సమర్థుడని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. రాష్ట్రానికి ఆదాయం ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయి. సంపద సృష్టిస్తేనే సంక్షేమం సాధ్యం. తెలుగుదేశం ప్రభుత్వం సంపద సృష్టించి ఆ సంపదను సంక్షేమానికి ఖర్చు చేస్తుందని స్పష్టం చేశారు. పేదల గురించి మాట్లాడుతున్న పెత్తందారు జగన్‌రెడ్డి.. అన్న క్యాంటీన్లను రద్దు చేసినపుడు పేదలపై ప్రేమ గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. పేదలపై జగన్‌ది కపటప్రేమని, పేదల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయి కొత్త రాష్ట్రంగా ఏర్పడినపుడు –ఆంధ్ర తెలంగాణ మధ్య తలసరి ఆదాయ వ్యత్యాసం 35 శాతంగా ఉందని, అలాంటి తరుణంలో అధికారం చేపట్టి ఆ వ్యత్యాసాన్ని 27శాతానికి తీసుకొచ్చామన్నారు. జగన్‌రెడ్డి అసమర్థ పాలన కారంగా తిరిగి తలసరి ఆదాయ వ్యత్యాసం 45 శాతానికి పెరిగిపోయిందన్నారు. ఏవిధంగా చూసినా జగన్ అసమర్థ పాలన కారణంగా రాష్ట్రం తిరోగమన స్థితికి చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాయుడుపేట అభివృద్ధికి విస్తృత ప్రణాళికలు అమలు చేస్తామని హామీ ఇస్తూనే.. ఐటీ పార్క్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దిగ్గజ కంపెనీలు వస్తే –ఇక్కడేవుండి ప్రపంచంలోని పెద్ద ఉద్యోగాలను యువత సాధించవచ్చన్నారు. ఇంటింటికి మంచినీటి సదుపాయం కల్పిస్తామని, బీసీలకు రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. పింఛను సదుపాయంపై జగన్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని దుయ్యబడుతూ.. పింఛను పథకం అమలు చేసిందే తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే పింఛనును 4వేలు ఇస్తామని, అదీ మొదటి తేదీనే అందేలా చూస్తామన్నారు. అనివార్య కారణాలతో 3 నెలలు పింఛన్ తీసుకోకపోయినా –కోతలు లేకుండా ఒకేసారి తీసుకునే సౌలభ్యాన్నీ కల్పిస్తామన్నారు. జగన్ తన అనుభవాన్ని ప్రశ్నిస్తుంటే నవ్వొస్తుందని, జగన్ ఏం చదువుకున్నాడు? ఎక్కడ చదువుకున్నాడు? ఆయనకున్న అనుభవమేంటో రాష్ట్ర ప్రజలకు తెలీందా? అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

బాబాయి గొడ్డలివేటు, కోడికత్తి డ్రామాలాడిన జగన్, తాజాగా కంటైనర్ డ్రామాకు తెరలేపాడని, అన్నీ ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. కంటైనర్‌లో దాచిన డబ్బు ఈ ఊళ్లోనూ 20 నుంచి 30 కోట్లు స్టాక్ పెట్టాడని, డబ్బులు పంచి మద్యం మత్తులో ఓట్లు వేయించుకోడానికి చూస్తున్నారని అంటూనే.. జగన్ ఆటలు సాగవని చంద్రబాబు హెచ్చరించారు. ఇంటికొకరు చొప్పున ఒక్కొక్కరు బయటకు వచ్చి వైసీపీ ఎన్నికల దురాగతాలను అడ్డుకోవాలని బాబు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపైనా తెలుగుదేశం జెండా ఎగరాలని, ఎన్డీయే అభ్యర్థుల గెలుపుతో రాష్ట్రం వెలగాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో ప్రజలు గెలిస్తే ప్రజా ప్రభుత్వం గెలిచినట్టేనని అభివర్ణిస్తూ.. తరువాత రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పరిగెత్తించే బాధ్యత తాను తీసుకుంటానని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.





## పవిత్ర పుణ్యక్షేత్రంలో

# పాపాత్ముడు మధుసూదన్

పవిత్ర పుణ్యక్షేత్రంలో పాదంపెట్టిన పాపాత్ముడు బియ్యపు మధుసూధన్ రెడ్డి. చేయని తప్పుడు పని లేదు. దోచుకోని మార్గం లేదు. పీడించని వర్గమూ లేదని చంద్రబాబు వైసీపీ అభ్యర్థిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి దేవాలయాన్నీ రాజకీయాలకు, దోపిడీకి కేంద్రం చేశాదన్నారు. మున్సిపల్ డంపింగ్ యార్డ్ భూమి ఆక్రమించాడని, స్వర్ణముఖి నది నుండి ఇసుక తవ్వుకుంటున్నాడని దుయ్యబట్టారు. నది సుందరీకరణ పేరుతో రూ.18 కోట్లు కొట్టేశాడని చంద్రబాబు విమర్శించారు. రేణిగుంటలోని అనాసంపల్లిలో 200 ఎకరాల ప్రభుత్వ భూముల్ని కబ్జా చేసి వెంచర్ వేసి దోచుకున్న దొంగ అన్నారు. ఏర్పేడులో మనం కంపెనీలను ఏర్పాటు చేస్తే.. ఆ కంపెనీలను బెదిరించి డబ్బులు దండుకుంటున్నాడని దుయ్యబట్టారు. ఎప్పుడో వచ్చిన ల్యాంకో కంపెనీని జగన్ ఎంతలా వేధించాడో ఇక్కడి ప్రజలందరకీ తెలుసు. ఎక్కడ డబ్బులిస్తే అక్కడ వాలిపోతున్నాడు. కప్పం కట్టలేదని 15 రోజులు మూయించేసి కార్మికులు రోడ్డున పడేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎదురుగా అరెకరం భూమి కబ్జా చేశాడని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడడం మానేసి, ప్రజల సంపద మాత్రం భారీగా దండుకున్నాడన్నారు. ఐదేళ్లలో ఎన్ని వేల కోట్లు దోచుకున్నాడో నాకంటే ఇక్కడి ప్రజలకే బాగా తెలుసన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో గంజాయి అమ్మకాలు, డ్రగ్స్ అమ్మకాలు, కల్తీ మద్యం సరఫరాకు కారణం బియ్యపు మధుసూధన్ రెడ్డి కాదా? కుమార్తెకు, బావమరిదికి ఒక్కో ప్రాంతం పంచి నియోజకవర్గాన్ని దోచుకుంటున్నది నిజం కాదా అని నిలదీశారు. ఇలాంటి దగాకోరుల్ని, దోపిడీ దారుల్ని వెనకేసుకొస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదు. ఇక్కడి ప్రజలు ఈ ఎమ్మెల్యే కారణంగా ఎంతలా అవస్థలు పడుతున్నారో ప్రజా స్పందన చూస్తే అర్ధమైంది. జగన్ రెడ్డిపై, ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డిపై ప్రజలు ఏ స్థాయిలో తిరుగుబాటుకు సిద్ధమయ్యారో కనిపిస్తోంది. తెలుగు తమ్ముళ్లను కేసులతో ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరిస్తూనే.. జగన్ ముఠాకు తొత్తులుగా వ్యవహరించే అధికారుల్నీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రం గెలవాలి. ప్రజలు గెలవాలి. మన జీవితాలు వెలగాలి. అందుకే బీజేపీ తెలుగుదేశం జనసేన కలిశాయి. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ఏర్పడింది. సుధీర్‌రెడ్డికి, వరప్రసాద్‌కు ఓటు వేయాలి. శ్రీ కాళహస్తి ప్రజలు ఇచ్చే మెజార్టీ ఎలా ఉండాలంటే.. జగన్ రెడ్డిని, ఆ పార్టీని బంగాళాఖాతంలో కలిపేలా ఉండాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.














చైతన్యరథం

# వాలంటీర్లకు ఈసీ చెక్

- వారితో పింఛన్ల పంపిణీ వద్దని ఆదేశం
- కోడ్ ముగిసేవరకు ఫోన్లు, ట్యాబ్‌లు స్వాధీనం చేసుకోవాలి
- ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారనే ఫిర్యాదుల ఆధారంగా నిర్ణయం
- హైకోర్టు ఆదేశాల మేరకు ఫిర్యాదు పరిశీలన, నిర్ణయం

అమరావతి: ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. పింఛన్ల పంపిణీ బాధ్యతల నుంచి వాలంటీర్లను పక్కన పెట్టింది. వారితో నగదు పంపిణీ చేయించవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్ ఫోన్లను జిల్లా ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నగదు పంపిణీ పథకాల్లో ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవాలని సూచించారు.

ఎన్నికల విధులు, నగదు పంపిణీలో వాలంటీర్ల పాత్ర లేకుండా చూడాలని మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ నేతృత్వంలోని "సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ" (సీఎఫ్‌డీ) హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్లను పరిశీలించి, తగు నిర్ణయం తీసుకోవాలని ఈసీని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో పాటు, క్షేత్రస్థాయిలో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ వాలంటీర్లపై పలు ఫిర్యాదులు రావటం, దీనిపై పత్రికల్లో కూడా వరుసగా లెక్కకుమిక్కిలిగా కథనాలు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ తెలిపింది.

ఈసీఐ నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు.

### ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా

# యుద్ధప్రాతిపదికన పింఛన్లు పంపిణీ చేయాలి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు డిమాండ్
- పింఛన్ల సొమ్మును సొంత కాంట్రాక్టర్లకు ఊడ్చిపెట్టిన జగన్‌రెడ్డి
- టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటివద్దకే నెలకు రూ. 4 వేల పింఛన్



అమరావతి(చైతన్యరథం): సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లు ఒకటో తారీఖున లబ్దిదారుల ఇంటికి చేర్చేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి వాలంటీర్లను ప్రజా సేవా కార్యక్రమాలకు కాకుండా వైకాపా కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వాలంటీర్లు ఎన్నికల కమిషన్ నిబంధనావళిని ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు గురిచేసి, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్‌రెడ్డి కారకుడయ్యాడని దుయ్యబట్టారు. వాలంటీర్లను ప్రజా సేవకులుగా కాక తన పార్టీ కార్యకర్తల్లా జగన్‌రెడ్డి ఉపయోగించుకున్నందుకే కేంద్ర ఎన్నికల సంఘం వారిని ఎన్నికల విధులకు దూరంగా పెట్టిందని తెలిపారు. ఈ మేరకు అచ్చెన్నాయుడు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును జగన్‌రెడ్డి.. తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం ఊడ్చిపెట్టాడని అచ్చెన్నాయుడు తెలిపారు. దీంతో పింఛన్ల సొమ్ములు ఇవ్వడానికి నేడు ఖజానాలో డబ్బులు లేకుండా పోయాయని చెప్పారు. అయితే జగన్‌రెడ్డి తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి ఎన్నికల కమిషన్‌పైనా, నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌పైన దుష్ప్రచారానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. పింఛన్‌దారుల పట్ల వైకాపాకు ఏ మాత్రం అభిమానం ఉన్నా ఖజానాలో ఎందుకు డబ్బులు లేకుండా చేశారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వైకాపా కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను కొనసాగుస్తుందన్నారు. పింఛన్‌దారులకు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం నెలకు నాలుగు వేల రూపాయల పెన్షనును ఇంటివద్దకే వచ్చి పంపిణీ చేస్తుందని అచ్చెన్నాయుడు తెలిపారు.

## లోకేష్‌కు జెడ్ కేటగిరీ భద్రత



అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ జెడ్ కేటగిరీ భద్రత కల్పించింది. సీఆర్‌పీఎఫ్ (వీఐపీ వింగ్) బలగాలతో భద్రత కల్పిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. అక్టోబర్ 2016 ఏఓబీ ఎన్‌కౌంటర్ తరువాత లోకేశ్‌కు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని నాటి సెక్యూరిటీ రివ్యూ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయనకు భద్రతను తగ్గించింది.

సెక్యూరిటీ రివ్యూ కమిటీ సిఫార్సులను పక్కన పెట్టి వై కేటగిరీ భద్రత మాత్రమే కల్పిస్తూ వచ్చింది. ఈ క్రమంలో తగిన భద్రత కల్పించాలంటూ 14 సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్‌లకు లోకేష్ భద్రతా సిబ్బంది లేఖలు రాశారు. భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని అనేక సార్లు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. యువగళం పాదయాత్రలో లోకేష్ లక్ష్యంగా అనేక సార్లు జరిగిన వైసీపీ ప్రేరేపిత దాడులను వివరించారు. గతంలో మావోయిస్టు హెచ్చరికలు, భద్రతా పరంగా ఉన్న నిఘా వర్గాల సమాచారాన్ని కూడా పరిశీలించిన కేంద్రం... తాజాగా జెడ్ కేటగిరీ భద్రత కల్పించింది.

## డీఎస్సీ పరీక్ష వాయిదా

- టెట్ ఫలితాలు కూడా
- ఈసీ ఆదేశం

అమరావతి: ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ)పై ఉత్కంఠకు తెరపడింది. డీఎస్సీని షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తారా.. వాయిదా వేస్తారా అనే సందిగ్ధతకు ఈసీ తెరదించింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. మరోవైపు ఏపీ టెట్ ఫలితాల విడుదలకు కూడా ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. కోడ్ ముగిశాకే ఫలితాలు వెల్లడించాలని స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే డీఎస్సీ షెడ్యూలును మార్చిన పాఠశాల విద్యాశాఖ అధికా రులు.. మార్చి 30 నుంచి ఏప్రిల్ 30వరకు నిర్వహిస్తామని ఇటీవల ప్రకటించారు. పరీక్ష కేంద్రాల ఎంపికకు ఈ నెల 20 నుంచి ఐచ్ఛికాలు నమోదు చేసుకో వాలని, 25 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కానీ, ఇంతవరకు వెబ్‌సైట్లో పరీక్ష కేంద్రాల ఎంపికకే అవకాశం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో శనివారం సీఈవో ప్రకటనతో అభ్యర్థుల ఉత్కంఠకు తెరపడింది. మరోవైపు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలను ఈ నెల 14న విడుదల చేయాల్సి ఉండగా ఇంతవరకు విడుదల చేయలేదు. ఈసీ నిర్ణయం మేరకు కోడ్ ముగిసే వరకు టెట్ ఫలితాల కోసం ఎదురు చూడాల్సిందే.

## జగన్‌కు నిరసన సెగ

- సిద్ధం బస్సును అడ్డుకున్న మహిళలు





కర్నూలు: ఇన్నాళ్లు ప్రజల నిరసనలకు భయపడి పరదాల మాటున తిరిగిన సీఎం జగన్ ఇప్పుడు బస్సు యాత్ర పేరిట బయటకు రావటంతో జనాగ్రహ వేడి తగులుతోంది. మేమంతా సిద్ధం అంటూ బస్సు యాత్ర చేస్తున్న సీఎం జగన్‌కు కర్నూలు జిల్లాలో నిరసనలు ఎదురయ్యాయి. తాగునీటి కోసం గొంతెండిపోయి అల్లాడుతున్న మహిళలు జగన్ ప్రయాణిస్తున్న బస్సును అడ్డుకున్నారు. తుగ్గలి మండలం జొన్నగిరిలో తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ గ్రామస్థులు బస్సును అడ్డుకున్నారు. తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన నాయకుడు లేక గ్రామంలోని చెరువు నింపలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఖాళీ బిందెలతో మహిళలు.. జగన్‌ను అడ్డుకునేందుకు సిద్ధమైన విషయం ముందే తెలుసుకున్న పోలీసులు అప్రమత్తమయ్యారు. మహిళల వద్ద నుంచి ఖాళీ బిందెలను స్వాధీనం చేసుకున్నారు. అయినా సరే లెక్క చేయకుండా కొందరు మహిళలు సీఎం వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో మహిళానేత శ్రీదేవి బస్సులో నుంచి ఆందోళనకారులను వారించే ప్రయత్నం చేశారు. అయినా మహిళలు వెనక్కి తగ్గలేదు. దీంతో విధిలేని పరిస్థితుల్లో జగన్ బస్సులో నుంచి కిందకు దిగారు. సెక్యూరిటీ సిబ్బంది భారీగా మోహరించడంతో కొందరు మహిళలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పి వెళ్లిపోయారు. సీఎం జగన్ కనీసం స్పష్టమైన హామీ కూడా ఇవ్వలేదని గ్రామస్థులు వాపోయారు.

## జగన్‌పైకి చెప్పు, గుత్తిలో అవమానం



అనంతపురం జిల్లా గుత్తిలో సీఎం జగన్ కి తీవ్ర అవమానం జరిగింది. సీఎం జగన్ బస్సు యాత్ర సాగుతుండగా జగన్ బస్సుపైన నిలబడి జనానికి అభివాదం చేస్తున్నాడు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి జగన్‌పైకి చెప్పు విసిరారు. సామాన్య ప్రజలు తీసిన వీడియోలో ఈ దృశ్యం రికార్డయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా జగన్‌పై ప్రజల్లో ఎంత తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందో ఈ సంఘటన ద్వారా తెలుస్తోంది.

### దుర్మార్గ పాలన అంతానికే..

# మూడు పార్టీలు కలిశాయన్న పవన్



- పిఠాపురంలో ప్రచారం ప్రారంభం

పిఠాపురం: దుర్మార్గమైన పాలనను అంతం చేయడానికే టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాయని జనసేనాని పవన్‌కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి శనివారం జనసేనాని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తన కోసం సీటు త్యాగం చేసిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్మకు ధన్యవాదాలు తెలిపారు. పిఠాపురం నుంచి పోటీ చేస్తానని కలలో కూడా అనుకోలేదన్నారు. ఎంతో విశిష్టత కలిగిన నేల ఇది. నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకునేందుకు వచ్చా. అధికారంలోకి రాగానే ఇక్కడి ఆసుపత్రులన్నీ బాగు చేస్తా. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తా. నా సన్నిహితులతో మాట్లాడి ఇక్కడ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పెట్టిస్తా. మోడల్ నియోజకవర్గంలా తీర్చిదిద్దుతా. పిఠాపురంలోనే ఇల్లు కట్టుకుంటా. ఓడినా దశాబ్దం నుంచి ఒంటరిగా పోరాటం చేస్తున్న నన్ను ఓడించడానికి చిత్తూరు జిల్లా నుంచి మిథున్‌రెడ్డి వచ్చారు. మండలానికి ఓ నాయకుడిని పెట్టారు. రూ. వందల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమయ్యారని పవన్ ఆరోపించారు. కాకినాడ సెజ్‌కు భూములు ఇచ్చిన రైతులకు మేలు జరగలేదు. ఉప్పాడ తీరం కోతకు గురవుతుంటే వైకాపా నేతలు ఏం చేశారు? రకరకాల దోపిడీలు చేసిన జగన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి పేదలట! కాకినాడ పోర్టు... డ్రగ్స్, బియ్యం, డీజిల్ మాఫియాకు అడ్డాగా మారింది. ఎన్నికల ఖర్చుకు కావాల్సిన డబ్బును ఆ పోర్టులోనే దాచారు. యువతకు రూ.5 వేల జీతం కావాలా.. 25 ఏళ్ల భవిష్యత్తు కావాలా? జగన్ మాయమాటలకు మోసపోకండి. జగన్ అవినీతిపరుడు.. గద్దె దించాల్సిన సమయం వచ్చింది. వైకాపా వ్యతిరేక ఓటు చీలనివ్వకూడదనే కూటమిగా వచ్చామని పవన్ స్పష్టం చేశారు.

## జగన్ సభకు వచ్చిన వారికి డబ్బులు పంపిణీ



ఎమ్మిగనూరు: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో సీఎం జగన్ సభకు వచ్చినవారికి వైకాపా నాయకులు బహిరంగంగానే డబ్బులు పంపిణీ చేశారు. ఒక్కో బస్సుకు రూ.20వేల చొప్పున అందజేశారు. ఒక్కొక్కరికి రూ.300, మద్యం సీసా, బిర్యానీ అందించారు. వీరిని బలవంతంగా సభాస్థలికి తీసుకొచ్చినా, అలా వచ్చిన ప్రజలు ఇలా తిరిగి వెళ్లిపోయారు. పట్టణంలో కొందరు నేతలు బహిరంగంగానే ప్రజలకు డబ్బులు పంపిణీ చేశారు. ఎమ్మిగనూరులో లక్ష్మీపేట, సంజీవనగర్, సోమప్పనగర్, రాఘవేంద్ర, మునెప్పనగర్, ఎస్సీ కాలనీ, ముగతిపేట, మల్లారవీధి, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్లో ముందుగా టోకెన్లు ఇచ్చినవారికి డబ్బులు పంపిణీ చేశారు. ఈ సభకు వైకాపా వర్గీయులు రూ.కోట్లలో ఖర్చుచేసినట్లు సమాచారం.

# ఓటమి భయంతో పదేపదే అవే అబద్ధాలు

- ◆ అబద్ధాల్లో పీహెచ్‌డి సాధించిన జగన్ రెడ్డి
- ◆ అప్పుడు ముద్దులు.. ఇప్పుడు పిడిగుద్దులు
- ◆ ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం.. అంతా అరాచకమే
- ◆ జగన్‌పై మండిపడ్డ టీడీపీ సీనియర్ నేత దేవినేని

అమరావతి (చైతన్యరథం) జగన్‌రెడ్డి బస్సుయాత్ర తుస్సుమనటంతో ఓటమి భయంతో చెప్పిన అబద్ధాన్నే పదే పదే చెప్పి ప్రజల్ని ఇంకా మోసం చేయాలను కుంటున్నాడని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో పీహెచ్‌డి సాధించారని దేవినేని విమర్శించారు. గత ఎన్నికల ముందు బాబాయి హత్య కేసు, కోడికత్తి డ్రామాతో పేద ప్రజల్లో సానుభూతి పొంది, ఒక్క ఛాన్స్ అంటూ పాదయాత్రలో ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాన పిడిగుద్దులు గుద్దుతున్నాడని దేవినేని దుయ్యబట్టారు.

**అభివృద్ధి శూన్యం**

ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాధించిన ప్రగతి, అభివృద్ధి ఏమీ లేదు. రాష్ట్రంలో ఇసుక దొరక్క సామాన్య ప్రజలు రోడ్డున పడుతున్నారు. అవేమి జగన్ రెడ్డికి కనిపించవు. వాటి గురించి ఏం మాట్లాడరు. మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడగడానికి వస్తానని చెప్పి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతున్నావు. సిగ్గుగా లేదా? నాసిరకం మద్యం ద్వారా వేల కోట్ల రూపాయలు దోచేసి, 30 వేల మంది ప్రాణాలు పోయేందుకు కారణమై ఆ కుటుంబాలను దిక్కులేకుండా చేశావు. కరెంట్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి 9 సార్లు పెంచి ప్రజల్ని మోసం చేశారు. నాడు ఇంటి పన్ను రూ.200 కడితే నేడు రూ.1000 కు పెంచారు. అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని, ప్రతి జనవరికి మెగా డీఎస్సీ వేస్తానని చెప్పి యువతను మోసం చేశారు. ఇసుకలో వేలకోట్ల రూపాయలు దోపిడీ చేసి తాడేపల్లి ప్యాలెస్‌లో దాచుకున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ద్వారా 8లక్షల కోట్లు జగన్ దోచుకున్నాడు. వీటికి సమాధానం చెప్పగలవా జగన్ రెడ్డీ అని దేవినేని నిలదీశారు.

***విద్యావ్యవస్థ సర్వనాశనం***

పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానని కనీసం వ్యాట్‌చార్జీలు కూడా తగ్గించలేకపోయారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారు. అమ్మఒడి ద్వారా ఏటా 15 వేలు ఇస్తానని చెప్పి 13 వేలకు కుదించారు. ఇందులోనూ 7 లక్షల మందికి మొండిచేయి చూపించారు. పాఠశాలల్లో నాడు-నేడు అంటూ రంగులు, ఇటుక, సిమెంట్ రూపంలో దోపిడీ చేశారు. చివరకు చిన్నపిల్లలు తినే చిక్కీల కవర్లపై కూడా నీ ఫొటో వేసుకుని ప్రచారం చేసుకునే పరిస్థితికి దిగజారావు. టీడీపీ హయాంలో ఒక ప్రణాళిక ప్రకారం ప్రవేశ పెట్టిన పథకాలన్నీ ఈరోజు నీ ప్రచార పిచ్చికి వాడుకుంటున్నావని దేవినేని విమర్శించారు.

**చెల్లెళ్లకు జవాబు చెప్పు**

ఎన్నికల ముందు బాబాయి హత్య, కోడికత్తి డ్రామాతో ప్రజల్ని మోసం చేసి జగన్ అధికారంలోకి వచ్చాడు. నాడు సీబీఐ విచారణ కోరి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వద్దన్నావో సమాధానం చెప్పగలవా? తెల్లవారుజామునే బాబాయి హత్య జరిగిందని తెలిసినా సాయంత్రం వరకు పులివెందులకు ఎందుకు వెళ్లలేదు. నీ చెల్లెళ్లు సునీత రెడ్డి, షర్మిల అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పగలవా? బాబాయిని చంపిన హంతకుల్ని ఎందుకు పక్కన పెట్టుకున్నావ్? కడప ఎంపీ సీటు ఎందుకిచ్చావ్ అనే ప్రశ్నలకు జవాబు ఉందా? ఇద్దరు చెల్లెల్లకు సమాధానం చెప్పలేని జగన్ ఏ ముఖం పెట్టుకుని ప్రజల్ని ఓట్లు ఎలా అడుగుతాడని దేవినేని ప్రశ్నించారు.

**ఆ ప్యాలెస్‌లన్నీ ఎవరివి?**

పేదలూ- పెత్తందార్లు అంటూ ఊదరగొడుతున్న జగన్ రెడ్డి పేదవాడయితే ఇడుపులపాయ, కడప, బెంగళూరు, హైదరాబాద్, రిషికొండ, మద్రాస్‌లో ఉన్న ప్యాలెస్‌లు ఎవరివి? తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకున్న నువ్వు పేదవాడివా? అంగన్‌వాడీల జీతాలు పెంచుతానని మాయమాటలు చెప్పావు. ఆశావర్కర్లు, ఏఎన్ఎంలపై దౌర్జన్యాలు చేసి కేసులు పెట్టించి వాళ్లకు రక్షణ లేకుండా చేశాడని దేవినేని విమర్శించారు.

***పడకేసిన ప్రాజెక్టులు***

రైతు భరోసా కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 30 వేలు కలుపుకుని రూ.65వేలు ఇస్తున్నానని చెప్పుకోవడం సిగ్గు చేటు. గత ఐదేళ్లలో రైతులకు నష్టమే జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో ఏ డ్యాంలోనూ నీళ్లు లేకుండా పోయాయి. టీడీపీ హయాంలో పోల వరం ప్రాజెక్టు పనులు 72శాతం పూర్తి చేస్తే జగన్ రెడ్డి గాలి కొదిలేశాడు. ఉత్తరాంధ్ర సుజల ప్రవంతిని మరుగున పడేశారు. వంశధార, నాగవళి అనుసంధాన ప్రాజెక్టును నాశనం చేశారు. పులివెందులకు నీళ్లిచ్చిన చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌రెడ్డికి లేదు. పోలవరాన్ని పూర్తి చేసి ఉంటే రాష్ట్రం మొత్తానికి నీళ్లు వచ్చి ఉండేవి. జగన్ మూర్ఖత్వం, తెలివితక్కువ తనం వల్ల ప్రాజెక్టులన్నీ మూలన పడ్డాయని దేవినేని అన్నారు.

**మూడు ముక్కలాట**

మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులైజ్ చేస్తానని మోసం చేశారు. పీఆర్‌సీ, డీఏల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులను దారుణంగా మోసం చేశారు. సీపీఎస్ రద్దు అని చెప్పి గాలికొదిలేశావు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు తీసేసి ప్రాణాలు తీసే లిక్కర్ షాపులు పెట్టావు. ఇమాం, మౌజమ్ లకు 15 వేలు ఇస్తానని మోసం చేశావు. పాస్టర్లకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేశావు. అసైన్డ్ భూములను పరిరక్షిస్తానని చెప్పి భూములను దోచుకున్నారని దేవినేని మండిపడ్డారు.

**అన్నీ మాయమాటలే**

ఆర్టీసీ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి పేద ప్రజల్ని మోసం చేశారు. అంతే కాకుండా సిద్ధం సభలకు అద్దగోలుగా ఆర్టీసీ బస్సులకు వాడుకుంటున్నారు. అద్భుతమైన రోడ్లు వేస్తానని చెప్పి ఉన్న రోడ్లపై కూడా గుంతలు పూడ్చలేదు. ప్రతి నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజి ఏర్పాటు చేస్తానని చెప్పి మాటతప్పారు. రైతులకు గిట్టుబాటు ధరలు, మద్దతు ధరలు లేకుండా దోపిడీ చేస్తున్నారు. రూ. 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాడు చేస్తానని మోసం చేశారు. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తానని, చేనేత కార్మికులను ఉద్ధరిస్తానని మాయమాటలు చెప్పి



గాలికొదిలేశారు. ప్రకృతి విపత్తులకు రూ. 4000 కోట్లు సాయం చేస్తానని గాలికొదిలేశారు. నిర్మాణం పూర్తయిన 3 లక్షల టిడ్కో ఇళ్లు పాడుపెడుతున్నారు. పాదయాత్రలో 630 హామీలు ఇచ్చి చేతులు దులుపుకున్నావు. టీడీపీ హయాంలో 200 ఉన్న పెన్షన్‌ను చంద్రబాబు రూ.2000 చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ రూ. 3000 పెంచుతానని చెప్పిన జగన్ దానికి 55 నెలలు తీసుకున్నారని దేవినేని విమర్శించారు.

**ప్రజలే బుద్ధి చెబుతారు**

ఓడిపోతావనే భయంతోనే చెప్పిన అబద్ధాన్ని పదే పదే చెప్తూ పేద ప్రజల్ని మోసం చేస్తున్నారు. కోడికత్తి డ్రామా ఆడి నిందితుడైన దళిత యువకుడు శ్రీనుని 5 ఏళ్లు జైల్లో మగ్గబెట్టారు. అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని అక్రమ కేసులు పెట్టారు. అమరావతి రైతులపై తప్పుడు కేసులు పెట్టించారు. మహిళలను దూషించారు. అగ్రిగోల్డ్ బాధితుల్ని ఆదుకుంటానని చెప్పి మోసం చేశారు. 2019లో ఎన్నికల ముందు నువ్వు చెప్పిన పింక్ డైమండ్ ఎక్కడుంది తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందా? జగన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే జగన్‌కు బుద్ధి చెబుతారని దేవినేని హెచ్చరించారు.

# పేదల పెన్నిధి చంద్రబాబు, పేదల ద్రోహి జగన్

- మళ్లీ వస్తే రాష్ట్రాన్ని హెూల్‌సేల్‌గా అమ్మేస్తాడు
- జగన్ పాలనలో అన్ని వర్గాలకూ ద్రోహమే
- పెత్తందారు పదానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి
- ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న

అమరావతి(చైతన్యరథం): పేదల పెన్నిధి చంద్రబాబు అయితే పేదల ద్రోహి జగన్ అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల పిల్లలు సంపన్నులు కావాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే జగన్ వాటిని రద్దు చేశారు. పేద విద్యార్థుల కోసం చంద్రబాబు విదేశీ విద్య పథకం ప్రవేశపెడితే.. జగన్ దానిని రద్దు చేశారు. జగన్ నాసిరకం మద్యం బ్రాండ్లతో ప్రజలు, ముఖ్యంగా పేదల ప్రాణాలు తీసి, ఆరోగ్యాలను పాడుచేశారు. ధనవంతులకే అసెంబ్లీ, పార్లమెంట్ టిక్కెట్లు ఇచ్చిన వ్యక్తి జగన్. దుబాయి షర్టులు, లక్ష రూపాయల చెప్పులు తొడిగే వ్యక్తి జగన్. మద్యం, ఇసుక, గ్రానైట్, భూములు..అన్నింటా అవినీతే, దోపిడీనే. జగన్‌కు మళ్లీ ఓటేస్తే

రాష్ట్రాన్ని హెూల్‌సేల్‌గా అమ్మేస్తాడు. రిక్షా కార్మికుడు రిక్షానే తొక్కాలి, భవన కార్మికుడి కొడుకు కార్మికుడిగానే ఉండాలన్నది జగన్ ఆలోచన. తన ప్యాలెస్‌కు రోడ్డేసుకునేందుకు పేద ప్రజల నివాసాలు తొలగించిన వ్యక్తి జగన్. మరోపక్క బస్సులో ఉండి పరిపాలన చేసిన నాయకుడు చంద్రబాబు. జగన్ అలా చేయగలడా? సీఎం జగన్ రెడ్డి తానేదో పేదల్ని ఉద్ధరిస్తున్నట్లు...చంద్రబాబు పేదల ద్రోహి అన్నట్టుగా అబద్ధాలు చెబుతూ ప్రజల్ని మోసం చేయాలనుకోవటం సిగ్గుచేటని వెంకన్న మండిపడ్డారు.

**చంద్రబాబు ఎప్పుడూ పేదల పక్షపాతే**

చంద్రబాబు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆయనెప్పుడూ పేదల పక్షమే. బడుగు,బలహీన వర్గాల బంధువే. చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుంచి నేటి వరకు ఆయన ప్రతి అడుగు, ప్రతి నిర్ణయం పేద ప్రజల అభ్యున్నతి కోసమే. చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే వాటిని రద్దు చేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి. విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలు రద్దు చేసి పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లల చదువులకు అడ్డంపడ్డ దుర్మార్గుడు జగన్ రెడ్డి. చంద్రన్న బీమాను నీరుగార్చి కోటి 30 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత తొలగించిన పేదల ద్రోహి జగన్ రెడ్డి. ఇసుక, సిమెంటు ధరలు మూడు రెట్లు పెంచి భవన నిర్మాణ రంగాన్ని దెబ్బతీసి 30 లక్షల మంది కార్మికులను పస్తులు పాలుచేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి. అన్న క్యాంటీన్ల ద్వారా రూ. 5 కే చంద్రబాబు నాయుడు పేదల ఆకలి తీర్చితే వాటిని రద్దు చేసి పేదల పొట్ట కొట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని వెంకన్న విమర్శించారు.

**అన్ని వర్గాలకూ ద్రోహమే**

జగన్ హయాంలో డీజిల్, పెట్రోలు ధరలు పెంచేసి, గ్రీన్‌టాక్స్, పోలీస్, ఆర్టీఓ జరిమానాలు పెంచి మోటార్‌రంగ కార్మికుల పొట్టగొట్టారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచడమే కాకుండా, జగన్ రెడ్డి బినామీ కంపెనీల్లో తయారైన నాసిరకం మద్యం పోసి మందుబాబుల ప్రాణాలు తీస్తున్న పేదల ద్రోహి జగన్ రెడ్డి. జగన్ రెడ్డి నాసిరకం మద్యం తాగి 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారు, 30 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కరెంటు బిల్లులు మూడు రెట్లు పెంచి, బిల్లు ఎక్కువ వస్తోందనే సాకుతో సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్యలో కోత పెడుతున్న పేదల ద్రోహి జగన్ రెడ్డి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ.1,14,664 కోట్లు దారిమళ్లించిన సామాజిక న్యాయద్రోహి జగన్ రెడ్డి. 20 వేల ఎకరాల అసైన్డ్ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకున్న, తన బినామీ విద్యుత్ కంపెనీల కోసం 75 వేల ఎకరాలు ఆదివాసీల భూములు కాజేస్తున్న గిరిజన ద్రోహి జగన్ రెడ్డి. లక్ష బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోగా, 6 లక్షలమందికి చంద్రబాబు ఇచ్చిన నిరుద్యోగ భృతి రద్దు చేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి. పండగ కానుకలు, పెళ్లికానుకలు రద్దుచేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి. రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు రద్దు చేసిన మైనారిటీ ద్రోహి జగన్ రెడ్డి. స్థానిక సంస్థల్లో 10 శాతం బీసీ రిజర్వేషన్లు తగ్గించి, 16,800 రాజ్యాంగబద్ధ పదవుల్ని బీసీలకు దూరం చేసిన బీసీ ద్రోహి జగన్ రెడ్డి అని వెంకన్న దుయ్యబట్టారు.

**జగన్‌ది కపటప్రేమ**

పేదలకు చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకునేందుకు, పేదల పట్ల కపట ప్రేమ ఒలకబోస్తూ జగన్‌రెడ్డి సిద్ధం సభల్లో నటనను రక్తి కట్టిస్తున్నారు. పెత్తందారు అనే



పదానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి. కరుడుగట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. అతని మాయ మాటలు నమ్మడానికి ప్రజలెవరూ సిద్ధంగా లేరు, వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి ఆ పార్టీని బంగాళఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే పేదలకు మంచి రోజులొస్తాయి, వారి బిడ్డలకు బంగారు భవిష్యత్ ఉంటుందన్న భావనలో రాష్ట్ర ప్రజలున్నారు. ఎన్నికల ముందే వైసీపీ ఓటమి ఖాయమైంది. జగన్ రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెంకన్న స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో ప్రజలు అధికార మార్పును కోరుకుంటున్నారు

## - ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్



**మడకశిర (చైతన్యరథం):** శ్రీ సత్యసాయి జిల్లా, మడకశిరలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అధికార మార్పును కోరుకుంటున్నారని తెలియచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని జిల్లా పర్యటన సాగిస్తున్నారు ప్రజలకు చెప్పాలి అని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోల్పోయారు అని ,జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు తాండవిస్తున్నాయి, కరువులో ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాలలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిచారన్నారు. కరువులో విలవిల్లాడుతున్న రైతులకు ఇన్పుట్ సబ్సిడీని తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేసి నెలరోజులు కావస్తున్న నేటికీ రైతులకు అందని దుస్థితి నెలకొన్నదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే రైతులు ప్రజల సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తామని ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ పాండురంగప్ప, మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, బొజ్జప్ప, తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, అచ్చంపల్లి రమేష్, పత్తి కుంట నరేష్, కోట్ల రంగనాథ, నాగరాజు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండపేటలో రన్ ఫర్ జీసస్




## - సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేట (చైతన్యరథం): పాస్టర్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డేనియల్ పాల్ ఆధ్వర్యంలో మండపేట పట్టణంలో ఈరోజున జరిగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు. తొలుత వేలాది మంది క్రైస్తవులతో ర్యాలి నిర్వహించగా ర్యాలీలో పాల్గొన్నవారందరికీ స్థానిక బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే అభివాదం చేస్తూ ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ర్యాలిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజు శిలువపై అసువులు బాసిన క్రీస్తు మూడో రోజు తెల్లవారుజామున సమాధి నుంచి దర్శనమి చ్చాడని, దీనినే క్రైస్తవులు ఈస్టర్ పండుగగా జరుపు కుంటారన్నారు. సాటి మనిషి కోసం యేసుక్రీస్తు అనుసరించిన త్యాగ నిరతి, శత్రు వునైనా ప్రేమించాలన్న ఆదర్శాలు ప్రజలందరికీ అనుస రణీయమని పేర్కొన్నారు. యేసు క్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాల్ని క్షమించడానికే భూమిపై మళ్లీ అవతరించారన్నారు. లోక కళ్యాణం కోసం ప్రభువైన యేసు మళ్లీ వచ్చిన రోజు ఇవాళ్టి ఈస్టర్ పర్వదినమని అన్నారు. ప్రేమ, సహనం, శాంతి ని పంచిన కరుణామయుడు క్రీస్తు అని, ఆయన ప్రేమస్వరూపుడని పేర్కొన్నారు.

## ఎన్నారై టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు



**కువైట్ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ 42 వ అవిర్భావ దినోత్సవం వేడుకలు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు ములకల సుబ్బారాయుడు ఆధ్వర్యంలో గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోడూరి అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ ప్రతి పౌరుడికి కూడు,గూడు,గుడ్డ అందాలి,వారు ఆత్మాభిమానంతో బతకాలి అనే లక్ష్యంతో, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ప్రజలను దేవుళ్ళగా భావించి సంక్షేమంతో అభిషేకించి, అభివృద్ధితో హారతి ఇచ్చి ప్రజాశ్రేయస్సు అనే మంత్రాన్ని జపిస్తూ ప్రజల ఆశీర్వాదాలు పొందుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అండగా ఉంటూ వారిని రాజకీయంగా ప్రోత్సాహం కల్పిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ. ఎన్టీఆర్ ట్రస్ట్,ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ద్వారా సేవలందిస్తూ సామాజిక బాధ్యత కల్గిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమములో టీడీపీ సీనియర్ నాయకులు ములకల సుబ్బారాయుడు, మాలేపాటిసురేష్ బాబు,గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోడూరి ,కోశాధికారి మోహన్ రాచూరి,అస్మా, హవాల్లీ గవర్నరేట్ అధ్యక్షులు ముస్తాఖ్ ఖాన్, రెడ్డయ్య చౌదరి,మహిళ అధ్యక్షురాలు నారాయణమ్మ,కేశినేని మురళి,ఎస్సీ సామాజిక వర్గ నాయకులు బుజ్జయ్య ,సాధు కుమార్, బుద్దా కృష్ణ,వేణు,శంకర్ నాయుడు, వెంకటేష్ నాయుడు,దేవి తదితరులు పాల్గొన్నారు.

# అల్లాహ్ దయ అందరిపై ఉండాలి

## - మక్కా మసీదులో ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ప్రార్థనలు



కందుకూరు (చైతన్యరథం): రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించు కొని, ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులతో కలిసి కందుకూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు పట్టణంలోని మక్కా మసీదులో ఈ సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని 6, 7 వార్డులకు చెందిన ముస్లిం లు పెద్ద ఎత్తున పాల్గొనగా, ఉపవాసం పాటిస్తున్న ముస్లిం సోదరుల ందరికీ స్థానికులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ ఫిరోజ్, మియా, రూబీ, గౌస్, సలాం, మున్నా, జమీల్, ఖలీల్, నబీర్, షాకీర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వ్యవస్థల్లో విధానాల్లో మార్పు కోరుకుంటున్నారు



## - ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట (చైతన్యరథం):** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తాం..నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూస్తుంటే మన విజయం కూడా ఖాయమని, వ్యవస్థలో మార్పు, విధానాల్లో మార్పును ఏపీ ప్రజల కోరుకుంటున్నారని నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాతయ్య మాట్లాడుతూ.. మన యువత భవితకు కావాల్సిన నమ్మకం భరోసాని ఈ జగన్మోహన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేడన్నారు. రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పులు పాలు చేశాడు ఒకటో తారీకు నాటికి ఎవరికీ జీతాలు అందడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందుతాయన్నారు. పింఛనుదారులకు ప్రతినెల ఒకటో తారీకు నాటికి పెన్షన్ అందుతుంది అన్నారు. టిడిపి, బిజెపి, జనసేన చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదన్నారు. దివాలా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలని లక్ష్యంతో మూడు పార్టీలు జతకట్టాయన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు ఏడుసార్లు కరెంటు ఛార్జీలు పెంచారు అన్నారు. మన కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు పెంపు ఉండదని హామీ ఇస్తున్నామన్నారు. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత తెరుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నాసిరకం మద్యనే నిర్మూలిస్తామన్నారు.
గంజాయి, డ్రగ్స్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. ఎన్నోసార్లు తాగునీటి ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించిందన్నారు.
ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ విభజన తర్వాత 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. మహిళలకు కలలకు రెక్కలు పథకం కింద వడ్డీ లేని రుణాలు అందజేసి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తామన్నారు.

# బుడ్డా సమక్షంలో 100 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరిక



## - వైసీపీకి, ఎమ్మెల్యే శిల్పాకు మరో ఎదురు దెబ్బ

**శ్రీశైలం (చైతన్యరథం):** నియోజకవర్గం వెలుగోడు మండలం లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఆపార్టీకి చెందిన సీనియర్ మండల నాయకుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండ్ల శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండ్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి, రఘుస్వామి రెడ్డి, పుల్లం రాజు, దర్గా బాదుల సాహెబ్, శ్రీనివాసులు, ఉప్పరి రమణ తదితరులతో పాటు 100 కుటుంబాలు శనివారం మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తన రాజకీయ జీవితం ప్రారంభమైనప్పటి నుంచి కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలలో ఉంటూ వచ్చానని, నేటి రాజకీయ పరిస్థితులు, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నియంతృత్వ పోకడల నచ్చక, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా తొలిసారి తెలుగుదేశం పార్టీలో చేరానని మండ్ల శివ శంకర్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుని వలస నేతలకు బుద్ధి చెప్తామని ధీమా వ్యక్తం చేశారు.



కొవ్వూరులోని యువరాజ్ ఫంక్షన్ హాల్ నందు కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఆత్మీయ జనసందోహంలో జరిగిన సమావేశంలో పెంద్యాల అచ్చిబాబు ,టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింబల్ మాత్రమే మారింది.. మిగిలిందంతా సేమ్ టు సేమ్

- సత్య కుమార్ వెనుక శ్రీరామ్ ఉన్నాడు అది మర్చిపోవద్దు
- పార్టీ శ్రేణులకు ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు
- ఏప్రిల్ 4వ తేదీన ధర్మవరంకు సత్య కుమార్ రాక



**ధర్మవరం (చైతన్యరథం):** కేవలం సింబల్ మాత్రమే మారింది.. మిగిలినదంతా సేమ్ టు సేమ్ అని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పొత్తుల్లో భాగంగా ధర్మవరం టికెట్ బిజెపికి వెళ్లిన నేపథ్యంలో నిరాశలో ఉన్న పార్టీ శ్రేణులకు ఆయన ధైర్యాన్ని ఇచ్చారు. బిజెపి అభ్యర్థిగా బరిలో దిగబోతున్న సత్యకుమార్ ఏప్రిల్ 4వ తేదీన ధర్మవరం రానున్న నేపథ్యంలో ఆయన పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ముందుగా బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తాడిమర్రి, బత్తలపల్లి మండల నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం ధర్మవరం పార్టీ కార్యాలయంలో ధర్మవరం టౌన్, ధర్మవరం రూరల్ ప్రాంతాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గం తనకు చాలా పాఠాలు నేర్పిందన్నారు. వాస్తవంగా ఐదేళ్ల క్రితం ఉన్న పరిటాల శ్రీరామ్ వేరు ఇప్పుడు ఉన్నది వేరని ఆయన అన్నారు. తల్లి, తండ్రి, గురువు తర్వాత నాకు 4వ గురువు ధర్మవరం టిడిపి నేతలేనని అన్నారు. పొత్తుల్లో భాగంగా మనం టికెట్ త్యాగం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని.. దీనిని తన దురదృష్టంగా కాకుండా అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడవద్దని.. అప్పుడు ఎప్పుడూ ధర్మవరం నియోజకవర్గ నాయకులకు అండగా నేనున్నానన్నది మర్చిపోవద్దన్నారు. కొంతమంది నాయకుల్లా ఓడిపోగానే పార్టీలు మారి కార్యకర్తలను వదిలేసే టైపు నేను కాదని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఇక్కడ సింబల్ మాత్రమే మారిందని.. మనకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు. ముఖ్యంగా సత్య కుమార్ ఒక జాతీయ స్థాయి నాయకుడని.. అలాంటి వ్యక్తి ఈ ప్రాంతానికి రావడం మనకు ఎంతో మంచిదన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఆశయాల్ని సత్యకుమార్ ద్వారా మనం సాధించవచ్చని అన్నారు. నెల రోజులుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నైరాశంలో ఉన్నారని ఇక దాని నుంచి బయటికి రావాలని శ్రీరామ్ అన్నారు. కొంతమంది వైసీపీ నాయకులు అప్పుడే తమ ఆటలు మొదలు పెట్టారని వారందరికీ హెచ్చరించి చెప్పండి అని శ్రీరామ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థిగా కనిపిస్తున్నది సత్య కుమార్ అయినప్పటికీ.. ఆయన వెనుక పరిటాల శ్రీరామ్ ఉన్నాడని ధైర్యంగా చెప్పాలని సూచించారు. సింబల్ మారిన కారణంగా గ్రామాల్లో కొంత కన్ఫ్యూజన్ ఉంటుందని దానిని నివృత్తి చేయాల్సిన బాధ్యత మనదేనన్నారు. సత్యకుమార్ ని గెలిపించాల్సిన బాధ్యత కూడా మనమే తీసుకోవాలన్నారు. ఇప్పటికే ధర్మవరం పేరు ఢిల్లీ స్థాయిలో వినిపించిందని.. ఇప్పుడు సత్యకుమార్ గెలుపు తర్వాత ధర్మవరం పేరు మారు మ్రోగాలని శ్రీరామ్ అన్నారు. బిజెపి అభ్యర్థి రావడంతో మైనార్టీ నేతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఎక్కడో జరిగిన సంఘటనలు చూసి భయపడి ఇక్కడ ఏదో జరుగుతుందని భయపడవద్దన్నారు.

సమస్య ఏదైనా మీ వరకు రావాలంటే అది నన్ను దాటి రావాల్సిందేనని వారికి ధైర్యం చెప్పారు. నిన్నటి వరకు మనం ఇద్దరు శత్రువులతో పోరాడమని.. ఇక ఎన్నికల పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులకు సూచించారు. నెలరోజులుగా వృథా అయిన సమయాన్ని వారం రోజుల్లో కవర్ చేయాలని అన్నారు. ఏప్రిల్ 4వ తేదీన సత్యకుమార్ ధర్మవరం వస్తున్నారని.. ఆయనకు ఘన స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. అలాగే ఆయన ఇక్కడికి వచ్చిన తర్వాత అన్ని పంచాయతీల నాయకులకు నేరుగా పరిచయం చేయిస్తానని శ్రీరామ్ అన్నారు. మీరు గతంలో ఎంత ధైర్యంగా ఉన్నారో అంతకుమించిన ధైర్యంగా ఉండవచ్చని.. దీనికి నాది హామీ... అని శ్రీరామ్ వ్యాఖ్యానించారు.

# వైసీపీ నుంచి వలసలు.. టీడీపీలో జోష్

- రామగిరి మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు
- సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత
- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచన



**రాప్తాడు (చైతన్యరథం):** నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా రామగిరి మండలం కొత్తగాదిగకుంట గ్రామానికి చెందిన వైసీపీ, బీజేపీ నాయకులు మాజీ మంత్రి పరిటాల సునీత అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వైసీపీలో ఎలాంటి ప్రధాన్యం లేదని.. పైగా ఏ పని చేయాలన్నా అడ్డుపడుతున్నారని వారు అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, ఏదైనా పని చేయాలంటే అది పరిటాల సునీతతోనే సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. అందుకే తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. మరోవైపు మాజీ మంత్రి సునీత మాట్లాడుతూ వైసీపీ నుంచి రానున్న రోజుల్లో ఇంకా వలసలు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల వలనే ఈ వలసలు కొనసాగుతున్నాయని ఆమె అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చామన్న అభిప్రాయంతో ఉండవద్దని.. మీరంతా పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. వైకాపా జిల్లా కార్యదర్శి చిన్న పెద్దన్న, ప్రేమసాయి, చలిచీమల శ్రీనివాసులు, చదువు నరసింహులు, చింతకాయల మాదన్న, చింతకాయల నరేష్ మరియు అదే గ్రామానికి చెందిన బీజేపీ రామగిరి మండల కన్వీనర్ గొల్ల కృష్ణయ్య, గొల్ల బాలాజీ తదితరులు ఉన్నారు.

# బద్వేల్‌లో విస్తృతస్థాయి ఆత్మీయ సమావేశం



**బద్వేల్ (చైతన్యరథం):** నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం- బిజెపి - జనసేన పార్టీల విస్తృతస్థాయి ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి కడప తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ,యువ నాయకుడు రితేష్ రెడ్డి,బద్వేల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు రమేష్ తెలుగుదేశం, బిజెపి, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆలూరులో తెలుగు తమ్ముళ్లలో నయాజోష్



**ఆలూరు (చైతన్యరథం):** తాలూకా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీవీరభద్ర గౌడ్‌ని నియమించినందుకు తెలుగు తమ్ముళ్ళు చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలుపారు. అలాగే ఆలూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసు చేరుకున్న శ్రీవీరభద్ర గౌడ్‌ని టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శాలువా పూలమాలలతో భారీ జనసందోహంతో తమ అభిమానాన్ని చాటి చెప్పారు.అనంతరం కరిడిగుడ్డం గ్రామం చేరుకొని శ్రీశక్తి అవదూత మహాయోగి శ్రీమంగమాంబ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆరు మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు,వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు ప్రస్తుతం వివిధ హోదాలలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.



రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామం కి చెందిన నంద్యాల పద్మనాభ రెడ్డి, పాపిరెడ్డి బాల రామలింగారెడ్డి, లింగారెడ్డి శివరామ లింగారెడ్డి వీరితో పాటు మరి కొన్ని కుటుంబాలు భూమా అఖిలప్రియ అధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ ఆహ్వానించారు.

# ఎమ్మిగనూరు సభలో అన్నీ అబద్ధాలే చెప్పిన జగన్‌రెడ్డి

- అపవిత్రం చేశాడని పసుపునీళ్లతో శుద్ధి
- పార్టీ అధ్యక్షులు బిటీ నాయుడు, నియోజకవర్గ అభ్యర్థి బివి జయనాగేశ్వరరెడ్డి



**ఎమ్మిగనూరు (చైతన్యరథం):** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డి ఎమ్మిగనూరులో నిర్వహించిన బహిరంగసభలో అన్ని అబద్దాలు చెప్పి గతంలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజలను మభ్య పెట్టేందుకు మరొకసారి ముందుకు వచ్చారనీ అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ జగన్ మోసపూరితమైనా మాటలను నమ్మవద్దనీ, జిల్లా పార్టీ అధ్యక్షులు బి.టి.నాయుడు తెలిపారు. జగన్ అపవిత్రం చేసినటువంటి సభాప్రాంగణం గ్రౌండును పవిత్రతకు మారుపేరైన పసుపునీటితో ఎమ్మిగనూరు అభ్యర్థి బి.వి.జయనాగేశ్వరరెడ్డి, కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, పార్టీ నాయకులతో కలిసి శుద్ధిచేయడం జరిగిందనీ జిల్లా పార్టీ అధ్యక్షులు బి.టి.నాయుడు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అరున్నర సంవత్సరాల క్రితం వై.యస్. జగన్మోహన్రెడ్డి పాదయాత్ర సందర్భంగా కర్నూలు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కర్నూలు జిల్లాలో సాగు, త్రాగునీటి కోసం గురురాఘవేంద్ర, వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులను త్వరితగతిన చేపట్టి లక్షలాది ఎకరాల భూములను సాగులోకి తీసుకొని వచ్చి లక్షలాది ఎకరాల భూములను ఆయకటు కిందకు తెస్తానన్నారు. అయితే అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు పూర్తిఅయినా ఆ ప్రాజెక్టుల మాట మరిచారు. గురురాఘవేంద్ర, గుండ్రేవుల ఆలోచనే లేదు. అలాగే వేదవతిని గురించి పట్టించుకోలేదు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తాననీ మోసం చేశారు. కనీసం యువత వలసలు వెళుతుంటే నివారించేందుకు కూడా జగన్ ప్రభుత్వం ముందుకురాలేదన్నారు. పరిశ్రమలు తెచ్చి ఆదుకుంటానన్న జగన్ ఆ ప్రస్తావనే చేయలేదు. కానీ నిన్న మాత్రం తాను ఏవో గొప్పలు చేశాననీ చేయని వాటిని చేసినట్లు అబద్దాలు చెప్పి ప్రజలను మోసగించడం దారుణమైన విషయమనీ అందుకే వారి అబద్దాలను తెలియజెప్పుతూ ఈ రోజు శుద్ధిచేయడం జరిగిందనీ తెలియజేశారు.

# రాష్ట్రాభివృద్ధిలో ఎన్నారైలు, తానా పాత్ర ఎనలేనిది: జీవీ

వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ప్రవాస భారతీయులు, మరీ ముఖ్యంగా అమెరికాలో ఉంటున్న ఎన్నారైల పాత్ర ఎనలేనిదన్నారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు. అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా ఉన్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా మొదట్నుంచీ కూడా ఈ విషయంలో ఎంతో ప్రత్యేకంగా నిలుస్తోందన్నారు. ఖండాంతరాల దూరంలో ఉన్నప్పటికీ మాతృభూమిపై మమకారాన్ని మరిచిపోకుండా అన్ని విషయాల్లో ఇక్కడి వారికి అండగా నిలుస్తుంటారని, వారి సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. అటువంటి సంఘానికి అధ్యక్షుడిగా ఉన్న నిరంజన్ శృంగవరపు మరింతో ప్రత్యేకమన్నారు జీవీ. కొద్దిరోజులుగా ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న నిరంజన్‌ను వినుకొండకు ఆహ్వానించారు జీవీ. ఆయన ఆహ్వానం మేరకు వినుకొండ వచ్చిన నిరంజన్‌కు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సాదర స్వాగతం పలికారు. నిరంజన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ముగ్గురు కలిసి మధ్యాహ్నం భోజనం చేసి, అనంతరం వినుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నిరంజన్ శృంగవరపు తానా బృందంతో కలిసి తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసే ఆలోచనల్లో ఉన్నట్లు తెలిపారు. ఉచిత వైద్య, కంటి చికిత్స శిబిరాలు, కేన్సర్ బాధితులకు అండగా ఉండడం, రైతులకు అవసరమైన యంత్ర పరికరాలు, పేద విద్యార్థులకు తోడ్పాటు, ఉపకార వేతనాలు,



మహిళలకు కుట్టు మిషన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు వంటి వాటిని పెద్దఎత్తున పంపిణీ చేస్తున్నట్లు నిరంజన్ తెలిపారు. ఈ విషయంలో అమెరికాలో ఉన్న తెలుగువారందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు నిరంజన్. అనంతరం మాట్లాడిన జీవీ ఆంజనేయులు ఈ సేవా కార్యక్రమాల్లో పల్నాడు జిల్లాకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ఇక్కడి అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనివ్వాలని నిరంజన్ శృంగవరపునకు విజ్ఞప్తి చేశారు. తర్వాత మాట్లాడిన మక్కెన మల్లికార్జునరావు తానా సేవా కార్యక్రమాల్లో ఈ ప్రాంతానికి ప్రాధాన్యమిస్తే కరవుపీడిత పల్నాడుకు ఎంతో మేలుచేసినట్లు అవుతుందన్నారు.

## తూర్పులో గద్దె యాట్రిక్ సాధిస్తారు

- బి.జె.పి నాయకులు తోట శివనాగేశ్వరరావు

విజయవాడ తూర్పు (చైతన్యరథం): దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు రావడం ఖాయమని, తూర్పు నియోజకవర్గంలో గద్దె రామ్మోహన్ యాట్రిక్ సాధించడం తథ్యమని బి.జె.పి నాయకులు తోట శివనాగేశ్వరరావు అన్నారు.
శనివారం ఉదయం అశోక్నగర్లోని తూర్పు తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌ను నియోజకవర్గ బిజేపీ నాయకులు కలిసి మద్దతు తెలియజేసి, గద్దె రామ్మోహన్ గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బి.జె.పి రాష్ట్ర ప్రొటోకాల్ కన్వీనర్ తోట శివనాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం యాట్రిక్ కొడుతుందని, అలాగే రాష్ట్రంలో కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్ర బాబు ముఖ్యమంత్రి అవుతారన్నారు. దానిలో భాగంగా తూర్పు నియోజక వర్గంలో కూడా గద్దె రామ్మోహన్ అత్యధిక ఓట్ల మెజార్టీతో యాట్రిక్ సాధించ బోతున్నారని అన్నారు. అనంతరం గద్దె రామ్మో హన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రకాష్, తోట శివశంకర్, నదీమ్ భాషా, కర్రా ఈశ్వర్, మాచర్ల శ్రీనివాస్, పైడి నారాయణ స్వామి ఉన్నారు.



## బుగ్గనను ఓడించడమే మన లక్ష్యం !



- నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆత్మీయ సమావేశం
- తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

డోన్ (చైతన్యరథం): బుగ్గనను ఓడించడమే మన లక్ష్యమని, వచ్చే ఎన్నికల్లో అందరం కష్టపడి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి , హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... ఆత్మీయ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం రెండున్నర సంవత్సరాల నుండి నాతో కలసి కష్టపడి పని చేసిన తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. బుగ్గనను ఓడించాలనే లక్ష్యంతో నెలలో 28రోజులు తెలుగుదేశంపార్టీ కొరకు మనందరం కష్టపడిటం జరిగిందని అన్నారు. నా ఎదుగుదలకు కోట్ల కుటుంబంతో పాటు కె.యి.ప్రతాప్, బీసి జనార్ధన్ రెడ్డి , గౌరు వెంకటరెడ్డి సహకరించారని, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుదుని కలిసినప్పుడు కార్యకర్తలు ఎవరైతే కష్టపడ్డారో వారికి న్యాయం చేయాలని తెలపడం జరిగిందని , కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి కూడా న్యాయం చేస్తానని చెప్పారని అన్నారు. నేను డోన్, ప్యాపిలి, బేతంచేర్ల మూడు పట్టణాలలో పర్యటించినపుడు పేదలకు ఇంటి పట్టా ఇవ్వాలనుకున్నానని , కానీ ఇవ్వలేక పోతున్నందుకు బాధ పడుతున్నా అన్నారు. ఏది ఏమైనా గానీ రానున్న ఎన్నికల్లో బుగ్గనను ఓడించి, ఎమ్మెల్యే గా మన అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డిని , ఎం.పీ గా మన పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించుకోని నారా చంద్రబాబు నాయుదుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఎల్లవేళలా కార్యకర్తలకు మా కుటుంబం అండగా ఉంటుందన్నారు.



శంఖవరంలో జయహో బీసీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ బీసీ నాయకులు, టీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం ముసుగులో వైసీపీ చేస్తున్న అన్యాయాలను ప్రజలకు చెప్పాలి

- రాష్ట్ర భవిష్యత్తుకు బాగుండాలంటే చంద్రబాబు సీఎం కావాలి
- నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగుర వేయాలి
- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట (చైతన్యరథం): సంక్షేమం ముసుగులో వైసీపీలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు తెలియజేయాలని ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. నియోజకవర్గం, నందిగామ మండలం, కొణతమాత్మకూరు గ్రామంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు,బూత్ కమిటీ సభ్యులతో కలిసి శ్రీరాం తాతయ్య ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామంలో వేంచేసియున్న ఏజెండ్ల కోటయ్య స్వామి సహిత భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో, శిరిడి సాయిబాబా వారి దేవాల యంలో, శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి, సంక్షేమ ముసుగులో ప్రజల సొమ్ము దోచుకుంటూ,వైసిపి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాల వ్యాపారాలు ప్రజలకు



తెలియజేసి గ్రామాల అభివృద్ధి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువత భవిత కోసం, ప్రజలకు అప్పులతో కూడిన సంక్షేమం కాకుండా.. సంపద సృష్టించి తద్వారా మరింత సంక్షేమాన్ని అందించే విధంగా ఉండాలని అందుకుగాను మే 13 వ తేదీ జరిగే ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని ముఖ్య మంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలి. నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరవేసి నారా చంద్రబాబునాయుడుకి కానుకగా ఇవ్వాలని టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు.

## ఎన్డీయే కూటమి కలయిక వైసీపీ నేతలకు మింగుడుపడటం లేదు

- ఉమ్మడి నియోజకవర్గ అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం) : ఎన్డీయే కూటమి కలయిక వైసీపీ నేతలకు మింగుడుపడటం లేదని, అరాచకపాలనకు చరమగీతం పాడవలసిన సమయం దగ్గరపడిందని ఉమ్మడి నియోజకవర్గ అభ్యర్థి తంగిరాల సౌమ్య అన్నారు. పట్టణం కాకాని నగర్ నందు శనివారం నాడు ఎన్డీయే కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య . జనసేన పార్టీ సమన్వయ కర్త తంబళ్లపల్లి రమాదేవి, బీజేపీ ,తెదేపా,జనసేన నేతలతో కలిసి ఎన్డీయే కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమిలో ఓటు బదిలీ చాలా కీలక అంశం. ఎన్డీయే కూటమిలో మూడు పార్టీల వారు బూత్ స్థాయి వరకు వెళ్లి ప్రతి విషయం ప్రజానీకానికి చేరవేసే సారథులుగా పని చేయాలన్నారు. ఏప్రిల్ ఒకటి ఉదయం 9 గంటలకు కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. ఒకటవ తారీఖు నందిగామ పట్టణం కాకాని నగర్ మన కార్యాలయం నందు సాయంత్రం 5గంటలకు తెలుగుదేశం పార్టీ,బీజేపీ పార్టీ,జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం కలదు. దీనికి ఎన్డీయే కూటమి నేతలు అందరూ తప్పక హాజరు కాగలరు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడవలసిన సమయం ఆసన్నమయ్యిందని, ప్రతి ఒక్కరు యుద్ధ సైనికులులా పోరాడుదాం. ఎన్డీయే కూటమిని రాష్ట్రవ్యాప్తంగా గెలిపించుకుందామన్నారు.



# రాష్ట్ర యువత భవితను నిర్దేశించబోతోన్న ఎన్నికలివి : ప్రత్తిపాటి

- ప్రైవేట్ టీచర్లు, సిబ్బంది సమావేశంలో ప్రత్తిపాటి, లావు, యరపతినేని



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ప్రస్తుతం జరగబోతున్న ఎన్నికలే రాష్ట్ర యువత భవితను నిర్దేశించబోతున్నాయని, ప్రజలంతా ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రానికి, యువతకు మేలు చేసేదెవరో ప్రజలంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన తరుణమిద న్నారు ఆయన . శనివారం చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులి, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. అక్కడ మాట్లాడిన ప్రత్తిపాటి సరైన పాలకులు లేకపోతే యువత చదువుకున్న చదువులు నిరర్థకంగా మారతాయని, అందుకు జగన్ ఏలుబడే ఉదారహణ అని హెచ్చరించారు. సీఎం జగన్ వాలంటీర్ల ఉద్యోగాలు ఇచ్చారని... అదే చంద్రబాబు ఉంటే ఐటీ ఉద్యోగాలు వచ్చేవి అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడా ఉన్నత చదువులు పూర్తి చేసిన వారికి తగిన ఉద్యోగాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వతీరుపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యా లూ పూర్తి అసంతృప్తిగా ఉన్నాయన్నారు ప్రత్తిపాటి. రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి కావాలన్న, ఏటా డీఎస్సీ, క్రమం తప్పని జాబ్ నోటిఫికేషన్ల తో యువతకు మంచి భవిష్యత్తు ఉండాలన్న తెదేపా కూటమి వస్తేనే సాధ్యమన్నారు. పోలవరం పూర్తై 26 జిల్లాలకు తాగు, సాగునీటితో పాటు పరిశ్రమలకు నీరు ఇవ్వొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. చిలకలూరిపేటను అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన తన లాంటివ్యక్తితో పాటు ఉన్నతమైన విద్యాసంస్థను నిర్వహిస్తోన్న లావు శ్రీకృష్ణదేవరాయలును బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృద్ధి, పరిపాలన, భవిష్యత్తును కోరుకునే ప్రైవేట్ ఉపాధ్యాయులు. అధ్యాపకులంతా ఆలోచించి ఓటేయాలని కోరారు. పదిమందితో ఓటు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. విద్యార్థులకు 3 నెలలకొసారి పరీక్షలు వస్తే తమకు ఐదేళ్లకు ఒకసారి పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షలో ప్రభుత్వం, ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా మార్కులుంటాయని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులంతా ఆలోచించి, ఆచితూచి అడుగేస్తే సమాజంలోని మిగిలిన వ్యక్తులు కూడా వారి వెంట నడుస్తారని అన్నారు లావు. ఈ ఐదేళ్లలో చిలకలూరిపేటకు ఏం అభివృద్ధి జరిగింది? నరసరావుపేట ఎంపీగా తానేం చేశాననేది కూడా చూడాలన్నారు. అభివృద్ధి, నిధులు తీసుకురావడం ఒక ఎత్తయితే.. వీటన్నింటికీ మించి అభ్యర్థి ప్రవర్తన కూడా చూడాలన్నారు లావు. నిజాయతీగా ఉన్నారా.. అందుబాటులో ఉంటున్నారా.. పనులు చేయడానికి సుముఖంగా ఉన్నారా లేదా అనేవి పరిగణనలోకి తీసుకుని ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి, తమ ప్రాంతానికి ఎవరైతే మంచి చేస్తారని నమ్ముతారో వారిని బలపరచాలని సూచించారు.

అనంతరం గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుతో పాటు పిల్లల భవిష్యత్తుకు సంబంధించిని పునరుద్ఘాటించారు. సైకో జగన్ పాలనలో ఐదేళ్లలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని.. విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని ధ్వజమెత్తారు. అనుకున్నదే జరగాలని అనుకునే ఫ్యాక్షన్ మనస్తత్వం కలిగిన జగన్ అసలు సీఎం పదవికి అనర్హుడన్నారు యరపతినేని. తల్లి, తండ్రి, గురువు, దైవం ఇవేవి జగన్‌కు పనికిరావని, రాష్ట్ర ప్రయోజనాలు గాలికొదిలేసి.. సొంత ప్రయోజనాలే అజెండాగా పాలన సాగించారని, రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చేశారని దుయ్యబట్టారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ఎంపీ లావు, ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతు నిలవాలని పిలుపునిచ్చారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎంత మెజార్టీతో ప్రత్తిపాటి గెలవబోతున్నారన్నదే లెక్కపెట్టుకోవాలి గానీ గెలుపు గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. పల్నాడు జిల్లాలో ఏడుకు ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడిగా లావు శ్రీకృష్ణదేవరాయలును 2 లక్షల మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

# తూర్పు నియోజకవర్గాన్ని రక్షకుడిలా కాపాడుతున్న గద్దె రామ్మోహన్



- 8వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయినా తన సొంత నిధులతో నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రక్షకుడి మాదిరిగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తూర్పు నియోజకవర్గాన్ని కాపాడుకుంటున్నారని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ రఘురామ్ వీధిలో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవాలని కోరుకుంటున్నారని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారని అన్నారు. మద్యం ధరలు పెంచితే మద్యం తాగడాన్ని మానివేస్తారని మద్యం ధరలు విపరీతంగా పెంచానని వైఎస్. జగన్మోహన్రెడ్డి చెప్పుకుంటున్నారని, కాని కూలీ పనులు చేయగా వచ్చిన డబ్బులు మద్యం కొనుగోలుకు చాలక మా ఫించను డబ్బులు కూడా లాక్కుకుంటున్నారని తల్లులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గంజాయిని విచ్చలవిడిగా సరఫరా చేస్తూ యువత భవిష్యత్తును జగన్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. ఇలా ప్రతి వ్యవస్థను వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టించారని అన్నారు. టీడీపీ నాయకుడు పట్టాబి ఇంటిపై దాడి, టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై ఇనుప సుత్తిలతో దాడి, చెన్నుపాటి గాంధీపై దాడి చేసి కన్ను పోగొట్టడం ఈ సంఘటనలతో తమకు సంబంధం లేదని తూర్పు నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. దేవినేని నెహ్రూకు రాజకీయ భిక్ష పెట్టిన టీడీపీ పార్టీ కార్యాలయంపై దేవినేని అవినాష్ దాడి చేయడం సరికాదన్నారు. టీడీపీ అధికారంలో లేకపోయినా తన సొంత నిధులతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తూర్పు నియోజకవర్గాన్ని ఒక రక్షకుడి మాదిరిగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కాపాడుతున్నాడని గద్దె అనురాధ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గద్దె రామమోహన్ను మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుని తూర్పు నియోజకవర్గాన్ని, రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాల్సిందిగా ఆమె కోరారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18 వేలు అందచేస్తామని, ప్రతి మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేయడమే కాకుండా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఒకొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని చెప్పారు.

# వైసీపీ దుర్మార్గపు పాలనకు కాలం చెల్లిందన్న హరీష్



- అంతర్వేది దేవస్థానం నుండి ఎన్నికల ప్రచారం

**అమలాపురం (చైతన్యరథం) :** వైసీపీ ప్రజా వ్యతిరేకపాలనకు ప్రజలు విసిగి పోయారని ఈ దుర్మార్గపు పాలనకు కాలం చెల్లిందని పార్లమెంటు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ అన్నారు. పార్లమెంటు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, రాజోలు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్‌లు అంతర్వేది దేవస్థానం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఉదయం ఎనిమిది గంటలకు అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమం నిర్వహించి, ఎన్నికల ప్రచార చైతన్య రథానికి పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా హరీష్ మాధుర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ఆర్పిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు విసిగి పోయారని ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి కాలం చెల్లిందని ప్రజలంతా తెలుగుదేశం, జనసేన, బి జె పి ఉమ్మడి ప్రభుత్వం కొరకు ఎదురుచూస్తున్నారని హరీష్ మాధుర్ అన్నారు. కోనసీమ ప్రాంత ప్రజల చిరకాల కోరిక రైలు ప్రయాణం నేను తీరుస్తాను అన్నారు. కోనసీమ ప్రాంతాన్ని పారిశ్రామిక అభివృద్ధి వైపు నడిపించి నిరుద్యోగ సమస్య లేకుండా ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు త్రాగు నీరు, రోడ్లు, విద్య, వైద్యం అందేలా పని చేస్తానని హరీష్ అన్నారు. దేవస్థానం, పల్లవ పాలెం, గొంది, గుడిమూల, రామేశ్వరం, సఖినేటిపల్లి, అంతర్వేది పాలెం వరకు కొనసాగింది.

ఈ కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావు, ముదునూరి చినబాబు రాజు, కేతా శ్రీనివాస్, రుద్రరాజు వెంకటరామరాజు, నామన రాంబాబు, గుండుబోగుల పెద్దకాపు, ముప్పర్తి నాని, గుబ్బల శ్రీనివాస్, దాగంటి స్వామి, రాపాక నవరత్నం, మంగెన భూదేవి, బందెల పద్మ, ఆడబాల సాయిబాబా, పోతురాజు కృష్ణ, వనమాలి మూలా స్వామి, తిరుమాని ఆచార్యులు, చింతా వీరభద్రేస్వరావు, కాకి లక్ష్మణ్, చెల్లుబోయిన శ్రీనివాస్, చెల్లింగి సత్యనారాయణ, గోనిపాటి రాజు, కవురు శ్రీనివాస్, కాంద్రేకుల రాము మరియు వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో అరాచక పాలన

- టీడీపీ రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్

**గుంటూరు (చైతన్యరథం):** జగన్ రెడ్డి పాలనలో బడుగు ,బలహీన వర్గాల ఆస్తులకు,ప్రాణాలకు రక్షణ లేదు అని యం. ధారు నాయక్ రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు విమర్శించారు. జగన్ రెడ్డి పాలనలో బీసీ ,ఎస్సి,ఎస్టీ ,మైనారిటీ ల అభివృద్ధి మరిచి. బడుగు ,బలహీనవర్గాల మీద భౌతిక దాడులు చేస్తున్నారు.టీడీపీ ప్రభుత్వంలో ఎస్సి, ఎస్టీ ల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ మరియు సబ్ ప్లాన్ నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తే ఈ జగన్ రెడ్డి కార్పొరేషన్ లకు నిధులు ఇవ్వకుండా సబ్ ప్లాన్ 5 వేల కోట్లు నిధులను దారి మళ్లించిన గిరిజన ద్రోహి జగన్ రెడ్డి. చంద్రబాబు ప్రభుత్వంలో మన్యం లో కాఫీ తోటలు పెంచి అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తెస్తే, నేడు మన్యాన్ని గంజాయి వనం గా మార్చి, స్టోరేజ్ ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరాల గిరిజన భూములను అన్యాక్రాంతం చేసిన ఘనత ఈ జగన్ రెడ్డిదే అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 50 ఏళ్లకే వృద్యాప్య పెన్షన్ ఇస్తే ..దానిని జగన్ రెడ్డి 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తాననీ నమ్మించి ఇవ్వకుండా గిరిజన సోదరులను నయవంచన చేశాడు.గిరిజన ఏజెన్సీ మరియు తండాలలో మెరుగైన వైద్యం సదుపాయం కోసం వందల కి.మీ ప్రయాణం చేయలిసిన దుస్థి.మొబైల్ అంబులేన్సులు నిర్వీర్యం చేశాడు జగన్ రెడ్డి.గ్రామాలు ,పట్టణాలలో నివసించే ఎస్టీ సోదరులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వటం లేదు.టీడీపీ హయాంలో గిరిజన గ్రామపంచాయతీలో సమాచార సదుపాయాలను మెరుగుపరచడానికి 90 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో గిరి నెట్ పథకం ద్వారా 184 మొబైల్ టవర్లను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుది. గిరిజన యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. నైపుణ్యాభివృద్ధిలో 20వేల మంది శిక్షణ పొంది



ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి ఒక్కో పాఠశాలకు 12 కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తే. నేడు జగన్ రెడ్డి నాడు నేడు పేరుతో రంగులేస్తూ హడావుడి చేస్తున్నారు. ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజన యువత ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక వలసలు వెళ్తూ గంజాయి మరియు నాటు సారా వంటి చెడు అలవాట్లకు బానిసలై వారి బంగారు జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి గిరిజవ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు జరగాలంటే బాబు గారు రావాలి..సైకో జగన్ పోవాలి.. యం. ధారు నాయక్ రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు విమర్శించారు.

# 'భారత రత్న' అవార్డుల ప్రధానం చేసిన రాష్ట్రపతి ముర్ము

## పీవీ తరఫున అందుకున్న కుమారుడు ప్రభాకర్‌రావు

**ఢిల్లీ:** దేశ అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" ప్రదానోత్సవం శనివారం నిర్వహించారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము వీటిని ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్‌రావు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు హాజరయ్యారు. పలు రంగాల్లో దేశానికి సేవలందించిన ఐదుగురు ప్రముఖులకు ఈ ఏడాది మూడు విడతల్లో 'భారతరత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకుర్, భాజపా అగ్రనేత ఎల్. కె. అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను ఈ అత్యున్నత పురస్కారంతో గౌరవించారు. ఇందులో నలుగురికి మరణానంతరం ఈ అవార్డు లభించగా... నేడు వారి కుటుంబసభ్యులకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. కర్పూరీ ఠాకుర్ తరఫున ఆయన కుమారుడు రామ్‌నాథ్, చౌదరీ చరణ్ సింగ్ తరఫున



ఆయన 'మనవుడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరఫున అవార్డును కుమార్తె నిత్యా రావు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం అద్వానీ ఇంటికెళ్లి 'భారతరత్న' ప్రదానం చేయనున్నారు.

# రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన బీజేపీ మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా విడుదలలో ముందున్న భారతీయ జనతా పార్టీ కీలకమైన ఎన్నికల మేనిఫెస్టో కమిటీని శనివారంనాడు ఏర్పాటు చేసింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన 27 మందితో కమిటీని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కో-కన్వీనర్‌గా పీయూష్ గోయెల్‌ను నియమించారు. కమిటీ ఇతర సభ్యులుగా ఇటీవలే ఎన్నికైన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజీవ్ చంద్రశేఖర్, కిరణ్ రిజిజు, రాజీవ్ చంద్రశేఖర్, స్మృతి ఇరానీ తదితరులు ఉన్నారు. ఏడుదశల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19న మొదలై జూన్ 1వ తేదీతో ముగియనున్నాయి. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# విద్యార్థికి రూ.46 కోట్ల ఆదాయపన్ను నోటీస్!

**గ్వాలియర్:** మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు చెందిన ఓ విద్యార్థికి ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ షాకిచ్చింది. ఏకంగా రూ.46 కోట్ల నోటీస్ పంపించింది. ఓ సాధారణ విద్యార్థి అయిన తనకు అంత ట్యాక్స్ నోటీస్ రావడంతో ఆ కుర్రాడు షాకయ్యాడు. ఆ తర్వాత అసలు విషయం తెలుసు కుని అవాక్కయ్యాడు. ఆ కుర్రాడి పాన్ కార్డును కొందరు దుర్వినియోగం చేసినట్టు విచారణలో బయటపడింది. అందువల్లే అతడికి ఐటీ నోటీస్ వచ్చింది. గ్వాలియర్ జిల్లాకు చెందిన ప్రమోద్ కుమార్ అనే యువకుడి బ్యాంకు ఖాతా నుంచి అతడికి తెలియకుండా రూ.46 కోట్ల లావాదేవీలు జరిగాయి. అతడి పాన్ కార్డును ఉపయోగించి ముంబై, ఢిల్లీ ప్రాంతాల్లో ఓ కంపెనీని 2021లో ప్రారంభించారు. ఆ పాన్ కార్డు ద్వారా లావాదేవీ లు జరిపారు. దీంతో ఐటీ, జీఎస్టీ విభాగాల నుంచి ప్రమోద్ కుమార్‌కు నోటీసులు వచ్చాయి. దీంతో అవాక్కైన ప్రమోద్ కుమార్ అసలు విషయం తెలుసుకుని షాకయ్యాడు. తనకు తెలియకుండానే ఇదంతా జరిగిందని చెబుతున్నాడు. ఆదాయపు శాఖ నుంచి నోటీస్ వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అసలు విషయం తెలుసుకున్నాడు. తన పాన్ కార్డు దుర్వినియోగం అయినట్టు తెలుసుకుని వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయినా వారి నుంచి స్పందన లేకపోవడంతో శుక్రవారం ఏఎస్పీ ఆఫీస్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నట్టు ఏఎస్పీ తెలిపారు.

# మద్యం పాలసీ కేసులో మరింత బిగుస్తున్న ఉచ్చు

## - మరో ఆప్ మంత్రిని ప్రశ్నించిన ఈడీ

**ఢిల్లీ:** దేశ రాజధానిలో మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకోగా... తాజాగా మరో మంత్రికి సమన్లు జారీ అయ్యాయి. ఢిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. విచారణ నిమిత్తం ఈ రోజే దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కేసుకు సంబంధించిన మంత్రిని ప్రశ్నించిన ఈడీ అధికారులు... ఆయన వాంగ్మూలాన్ని రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయ శాఖ మంత్రిగా ఉన్నారు. మద్యం విధానంపై ముసాయిదాను తయారు చేసే సమయంలో అప్పటి ఆప్ కమ్యూనికేషన్ ఇంఛార్జ్ విజయ్ నాయర్... గహ్లోత్ అధికారిక నివాసాన్ని వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 1తో ఆయన కస్టడీ ముగియనుంది.



ఇటీవల కోర్టు విచారణ సందర్భంగా జడ్జి అనుమతితో సీఎం స్వయంగా తన వాదనలు వినిపించారు. కేవలం నాలుగు వాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఆప్ నేతల ఇళ్లల్లో దర్యాప్తు అధికారులు సోదాలు జరిపారు. కస్టడీలో ఉన్నప్పటికీ సీఎం అక్కడి నుంచే పాలన సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తన సహచర మంత్రులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అయితే, కేజ్రీవాల్‌ను పదవి నుంచి తొలగించాలని తాజాగా ఢిల్లీ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఇదే విషయంపై గతవారం కూడా పిటిషన్ దాఖలవ్వగా... న్యాయస్థానం దాన్ని కొట్టేసింది.

# భార్యను పిశాచి అని పిలవడం క్రూరత్వం కాదు: పాట్నా హైకోర్ట్




**పాట్నా:** భార్యను భూతం, పిశాచి అని భర్త పిలవడం క్రూరత్వం కాదని పాట్నా హైకోర్టు తెలిపింది. వైవాహిక సంబంధాలు లేదా దెబ్బతిన్న సంబంధాలలో భార్యాభర్తలు ఒకరినొకరు దుర్భాషలాడుకోవడం, అసభ్యకరమైన పదజాలం వాడటం సాధారణమేనని పేర్కొంది. దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. జార?ండ్‌కు చెందిన భర్త నరేష్ కుమార్, మామపై అతడి భార్య 1994లో నవాదా కోర్టును ఆశ్రయించింది. వరకట్నంగా కారును డిమాండ్ చేస్తున్నారని, దీని కోసం తనను మానసికంగా, భౌతికంగా హింసించారని ఆరోపించింది. కాగా, ఆ కేసు బీహార్‌లోని నలందా జిల్లా కోర్టుకు బదిలీ అయ్యింది. నరేష్, అతడి తండ్రికి కోర్టు ఏడాది జైలు శిక్ష విధించడంతోపాటు కోర్టు ఖర్చులు చెల్లించాలని ఆదేశించింది. వారిద్దరూ అదనపు సెషన్స్ కోర్టును ఆశ్రయించగా పదేళ్ల తర్వాత 2008లో వారి పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఈ మధ్యకాలంలో జార్ఖండ్ హైకోర్టు ఆ భార్యాభర్తలకు విడాకులు మంజూరు చేసింది. మరోవైపు నలంద జిల్లా కోర్టు జారీ చేసిన తీర్పును తండ్రీకొడుకులు పాట్నా హైకోర్టులో సవాల్ చేశారు. న్యాయమూర్తి బిబేక్ చౌదరి నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 21వ శతాబ్దంలో ఉన్నప్పటికీ విడాకులు పొందిన భార్యను ఆమె భర్త, మామ.. భూతం, పిశాచి పేరుతో వేధించారని ఇది కూర్రత్వమేనని ఆ మహిళ తరపు న్యాయవాది వాదించారు. దీనిని ఖండించిన పాట్నా హైకోర్టు దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

# మిసా భారతికి ఊరట... బెయిల్ మంజూరు



**పాట్నా:** పాటలీపుత్ర ఆర్జేడీ లోక్‌సభ అభ్యర్థి, లాలూ ప్రసాద్ యాదవ్ తనయ మిసా భారతికి దానాపూర్ సివిల్ కోర్టు ఊరట కలిగించింది. శనివారం ఆమె కట్టుదిట్టమైన భద్రత మధ్య కోర్టుకు హాజరయ్యారు. జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ విచారణ అనంతరం ఆమెకు బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 2019 ఎన్నికల సందర్భంగా మానేర్ పోలీస్‌స్టేషన్‌లో మిసా భారతిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద కేసు నమోదైంది. అప్పటి నుంచి ఆ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసులో మిసా భారతిని హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు రూ.10వేల బాండ్‌పై మిసా భారతికి బెయిల్ మంజూరు చేసింది. ఆమెను కోర్టు నుంచి బయటకు తీసుకెళ్తుండగా జర్నలిస్టులు ఆమెను మాట్లాడాలని కోరగా.. కారులో కూర్చొని వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా.. రైల్వేలో ఉద్యోగాలకు భూమికేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన తొలి చార్జిషీట్‌లో మిసా భారతి పేరున్నది. లాలూ ప్రసాద్ కుమార్తె మిసా భారతి ఆర్జేడీ టిక్కెట్‌పై ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. పాటలీపుత్ర నుంచి ఆమె ఇప్పటికే రెండుసార్లు పోటీచేసి బీజేపీ అభ్యర్థి రాంకృపాల్ యాదవ్ చేతిలో ఓడిపోయారు. లాలూ ప్రసాద్ కూడా ఆమెను రెండుసార్లు రాజ్యసభకు పంపారు.

# అరుణాచల్ ప్రదేశ్‌లో పది మంది ఎమ్మెల్యేలు ఏకగ్రీవం

**ఈటానగర్:** అరుణాచల్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగక ముందే 10 ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరుణాచల్‌లో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ఉపసంహరణ గడువు శనివారంతో ముగిసింది. నామినేషన్‌ల గడువు ముగిసిన అనంతరం రాష్ట్రంలోని మొత్తం 60 స్థానాలకుగాను 10 స్థానాల్లో కేవలం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే ఉన్నాయి. ఆ పది మందిలో అందరూ బీజేపీ అభ్యర్థులే ఉన్నారు.

దాంతో ఆయా నియోజకవర్గాల్లో వారు ఎమ్మెల్యేలుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఇలా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ, ఉప ముఖ్యమంత్రి చౌనా మెయిన్ కూడా ఉన్నారు. సీఎం ఖండూ ముక్తో అసెంబ్లీ స్థానం నుంచి, డిప్యూటీ సీఎం చౌనా మెయిన్ చౌఖామ్ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్‌లు వేశారు. ఇక ఏకగ్రీవంగా ఎన్నికైన మిగతా 8 మందిలో సగలీ అసెంబ్లీ స్థానం నుంచి రతు టెకీ, తాలీ నుంచి జిక్కీ టకో, తలిహా నుంచి న్యాటో దుకమ్, రోయింగ్ నుంచి ముట్చు మితి, జిరో హపోలీ నుంచి హేగ్ అప్పా, ఇటానగర్ నుంచి టెకీ కసో, బొండిలా నుంచి డోంగ్రు సియోంగియూ, హయులియాంగ్ నుంచి దసంగ్లూ పుల్ ఉన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో తొలి విడత లోక్‌సభ ఎన్నికల తోపాటే ఏప్రిల్ 19న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది.